
RNI NO. TELTEL/2022/83470
manasakshi.in
# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి


కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డి కి తేడా ఏమీ లేదు..!
-మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు


రూ.71,300.. రికార్డు స్థాయికి 10 గ్రాముల బంగారం ధర

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :195 | మంగళవారం 02 ఏప్రిల్ 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in


## సాగర్ ఎడమ కాలువకు తాగునీరు విడుదల

# కరువు కాంగ్రెస్ తెచ్చిన దుస్థితి

- వందరోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్యలు
- పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున ఇవ్వాలి
- నల్గొండ జిల్లా ముషంపల్లిలో రైతులను పరామర్శించిన కేటీఆర్

**నల్లగొండ ,ఏప్రిల్ 1, మనసాక్షి.**

ఆనాటి తెలంగాణ రైతుల దుస్థితికి, అవస్థలకి చిహ్నంగా నిలిచిన బోర్ల రామిరెడ్డిని, ఆయన దీన పరిస్థితిని కేసీఆర్ వందల సార్లు చెప్పారనిముశంపల్లికి చెందిన రాంరెడ్డి పేరు బోర్ల రామిరెడ్డిగా మారిందనిగండేపోయిన మల్లయ్య యాదవ్, బోర్ల రామిరెడ్డి గారి పరిస్థితులు తెలుసుకున్న తర్వాత మనసున్న ప్రతి ఒక్కరికి బాధ కలుగుతుందని అందుకే మల్లన్నను ప్రత్యేకంగా కలిసేందుకు ఈరోజు ముషంపల్లికి రావడం జరిగిందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారుతమ పంటలన్నీ ఎండిపోయాయని అప్పుల పాలయ్యమని కెసిఆర్ ఉన్నన్ని రోజులు రైతులు బాగున్నారని మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలన్నా మల్లయ్య వీడియోని చూసి ఆయనను పరామర్శించడానికి సోమవారం కేటీఆర్ ముషం పల్లి గ్రామంలోని ఆయన ఇంటికి చేరుకున్నారు .ఈ సందర్భంగారైతు మల్లయ్య ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూరామ్ రెడ్డి అన్నను కలిసినా, మల్లన్నను కలిసినా, కొంతమంది మహిళలను కలిసినా, గత పది సంవత్సరాలలో ఏ రోజు తాగునీటికి, సాగునీటికి కొరత రాలేదని చెప్పారని తెలిపారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పంటలు ఎండిపోయినయ్, తాగునీరు దొరకని పరిస్థితి ఉందని తమ దినావస్థను చెప్పుకుంటున్నారని అన్నారు.ఇది కాలం తెచ్చిన కరువు కాదు, అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని ప్రతి ఒక్కరు చెబుతున్నారు ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టును విఫల ప్రాజెక్టుగా చూపించాలని రిజర్వాయర్లలో నీళ్ళు

మిగతా 2లో



# దంచికొడుతున్న ఎండలు 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల గరిష్టానికి చేరుకున్నాయి. సూర్యుడి ప్రతాపంతో ఉదయం నుంచే ఉక్కపోత మొదలవుతున్నది. పొద్దున 9 గంటలకే భానుడు భగభగమంటున్నాడు.


2 లో

# కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

- పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా
- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి ఎలా మాట్లాడుతారు
- అప్పలకుప్పగా మార్చి అభివృద్ది అంటే నమ్మాలా
- యాదాద్రి పవర్ ప్లాంట్ అంగీకారం కాకున్నా నిర్మాణమా
- కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ భట్టి విక్రమార్క

పదేళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్ధాలు మాట్లాడారని చెప్పారు.


2 లో

# మార్చిలో జీఎస్టీ వసూళ్లలో రికార్డు

## రూ. 1.78 లక్షల కోట్ల జీఎస్టీ వసూలు



**న్యూఢిల్లీ,మనసాక్షి:**దేశంలో మోడీ సర్కార్ ప్రవేశపెట్టిన వస్తు సేవల పన్నురికార్డు వసూళ్లతో దూసుకుపోతోంది. వ్యాట్ స్థానంలో తీసుకురాబడిన జీఎస్టీ ఊహించిన దానికంటే మెరుగైన పనితీరును కనబరుస్తోంది. మార్చిలో రూ. 1.78 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్లు కేంద్రం వెల్లడించింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఇది 11.5 శాతం ఎక్కువ. ఇది ఇప్పటి వరకు రెండవ అత్యధిక వసూళ్లు కావటం గమనార్హం. గరిష్టంగా ఫిబ్రవరిలో 12.5 శాతం వృద్ధి నమోదైంది. దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీలో వృద్ధి (17.6%) నమోదు కావడం వల్ల కలెక్షన్లు పెరిగాయని కేంద్రం తెలిపింది. ఇదే క్రమంలో జీఎస్టీ రీఫండ్స్ రూ.1.65 లక్షల కోట్లుగా నిలిచాయి. FY24లో జీఎస్టీ కలెక్షన్లు అంతకుముందు ఏడాదితో పోలిస్తే 11.7% పెరిగి రూ.20.14లక్షల కోట్లు వచ్చినట్లు తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరంలో సగటు నెలవారీ వసూళ్లు రూ.1.68 లక్షల కోట్లుగా నిలిచాయి. మునుపటి సంవత్సరం సగటు జీఎస్టీ వసూళ్లు రూ.1.5 లక్షల కోట్లను అధిగమించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి నాటికి తిరిగి చెల్లింపుల GST రాబడి నికర రూ.18.01 లక్షల కోట్లు, ఇది గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 13.4% వృద్ధి.

## కవిత మధ్యంతర బెయిల్ పటిషన్ విచారణ

# నాలుగో తేదీకి వాయిదా


2 లో


2 లో

జ్ఞానవాపీ ప్రాంగణంలో పూజలు చేసుకోవచ్చు
హిందూ పూజల కొనసాగింపునకు సుప్రీం అనుమతి

# మొదటి పేజి తరువాయి



## కరువు కాంగ్రెస్ తెచ్చిన దుస్థితి

నింపకుండా ఈ ప్రభుత్వం నాటకాలు ఆడింది కానీ కేసీఆర్ పర్యటన భయంతో నంది పంప్ హౌస్లో ఎల్లంపల్లి నుంచి నీళ్లు ఎత్తిపోసి కరీంనగర్ కి నీళ్లు వదిలినారన్నారు.నిన్నటిదాకా కాళేశ్వరం ఫెయిల్ అయిందని చెప్పి కానీ ఇదే రోజు అదే బాహుబలి మోటార్ల తో కరీంనగర్ కి నీళ్లు అందిస్తున్నారు కెసిఆర్ ఉన్నన్ని రోజులు నాగార్జునసాగర్ నుంచి మొదలుకొని. థాయిలాండ్ దాకా ప్రతి ఒక్కరికి సాగునీరు అందిందను తెలిపారు.గత పది సంవత్సరాలలో ఏనాడు ఒక బోరు వెయ్యాల్సిన పరిస్థితి రాలేదు అన్నారుకానీ గత నాలుగు నెలల్లో ఆరు బోర్లు వేసిన పరిస్థితి ఉందని రాంరెడ్డి చెప్పారు ఇది ఈరోజు రైతాంగం పరిస్థితి దారుణంగా ఉంది.. చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వల్ల కలిగినది ఈ దుస్థితి వంద పది రోజులు అయినా కూడానీళ్లు అందించలేని అసమర్థ పరిస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చింది కేవలం కేసీఆర్ గారిని బద్నాం చేయాలన్న దుర్మార్గ పూరిత, చిల్లర తాపత్రయంతో లక్షల మంది రైతుల పంటలను ఎండబెట్టింది

ఎక్కడెక్కడ అయితే పంట నష్టం జరిగిందో అక్కడ ఎకరానికి 25వేల రూపాయలు పంట నష్టం అందించాలి ఇది మీరు తెచ్చిన కరువుమీరు తెచ్చిన దుస్థితి కాబట్టి మీరు పరిహారం వెంటనే చెల్లించాలి .ఇప్పటివరకు ముఖ్యమంత్రి, కానీ ఒక్క మంత్రి కానీ రైతుల వద్దకి వెళ్లి పరామర్శించిన పాపాన పోలేదు కానీ ప్రధాన ప్రతిపక్షంగా మేము, మా నాయకుడు కేసీఆర్ గారు తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా మూడు నాలుగు జిల్లాలు తిరిగి రైతులకు పరామర్శించి ధైర్యం చెబుతున్నారు రైతాంగానికి ధైర్యం చెప్పే బాధ్యత ప్రభుత్వానికి లేదా ముఖ్యమంత్రి ఎక్కడున్నాడు... సమాధానం చెప్పాలి రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన పొంకణాల పోతిరెడ్డి రేవంత్ రెడ్డి ఎక్కడ పోయిండు వెంటనే రుణమాఫీ చేయనందుకు రాష్ట్ర రైతాంగానికి క్షమాపణ చెప్పాలి

రాష్ట్ర రైతాంగం పక్షాన మా పార్టీ కొట్లాడుతుంది ఇప్పటికే 200 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం రైతులు గుండె చెదురవద్దని, ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం వెంటనే క్వింటాల్ కి 500 రూపాయల బోనస్ ని అందించాలిరాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైన ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ఒత్తిడి తీసుకువస్తాం ఉత్తంకుమార్ రెడ్డి సమస్యను పరిష్కరించకుండా ఉత్త మాటలు మాట్లాడుతున్నాడు రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులంతా కూడా రాజకీయ చేరికల పైన దృష్టి పెట్టారు కానీ రైతాంగం సమస్యల పైన కాదు స్వయంగా ముఖ్యమంత్రి కేశవరావు గారి ఇంటికి వెళ్ళినప్పుడు కూడా కరెంటు పోయిందిఉత్తంకుమార్ రెడ్డి ఎంత బుఖాయించిన వాస్తవాలు వాస్తవాలే గాని అబద్ధాలు కావురాష్ట్ర మంత్రులకు దమ్ము ధైర్యం ఉంటే రైతుల ముందుకు వచ్చి కరెంటు కోతలు సాగునీటి కొరత లేదని చెప్పాలి ఇదే మాట ముచంపల్లికి వచ్చి రైతులతో చెప్పాలని మంత్రులకు సవాలు విసిరారు.ఈ గు కార్యక్రమములో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువకు తాగునీరు విడుదల

**నాగార్జునసాగర్ ,ఏప్రిల్ ,01 , మన సాక్షి :**

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా మిషన్ భగీరథ తాగునీటి అవసరాల నిమిత్తం సోమవారం సాయంత్రం సాగర్ డ్యాం అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేటి విడుదల చేశారు. ఎడమ కాలువ పరిధిలోని తాగునీటి అవసరాల నిమిత్తం 1000 క్యూసెక్కులతో ప్రారంభించి 2500 క్యూసెక్కుల మేరకు నీటిని విడుదల చేయునట్లుగా తెలిపారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 590 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టానికి గాను సోమవారం నాటికి 513. 40 అడుగుల నీటిమట్టం ఉంది.

## కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డి కి తేడా ఏమీ లేదు..!

-మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు

**దుబ్బాక, ఏప్రిల్ 1, మనసాక్షి :**


తెలంగాణను దోచుకున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్? రావుకు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చినటువంటి రేవంత్ రెడ్డికి తేడా ఏమీ లేదని మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. దుబ్బాక నియోజకవర్గం లోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు... రేవంత్ రెడ్డి కూడా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్? రావు బాటలోనే నడుస్తున్నారు అని అన్నారు. రైతులకు కష్టం వచ్చిందని బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తెలియదా అని ప్రశ్నించారు.కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక రైతు ఆయన అపాయింట్మెంట్? కోసం వస్తే నీవు అపార్ట్మెంట్ ఇవ్వకపోతే ఉత్తరం రాసి చనిపోయిన సంగతి నీకు తెలియదా అని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు పార్టీ మారి వేరే పార్టీలకు వెళితే వారిని కుక్కలు, నక్కలు అనడం కేసీఆర్ కు సిగ్గుచేటు అని అన్నారు. రేవంత్ రెడ్డి కి, చంద్రశేఖర్ రావుకు మెదక్ పార్లమెంట్ నుంచి మంచి గుణపాఠం చెప్పాలన్నారు. ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిగా మోడీ అవుతారు అని జోస్యం చెప్పారు. మెదక్ పార్లమెంట్ నుంచి బీఆర్?ఎస్ పార్టీకి అభ్యర్థి దొరకడం లేదని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తోటి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కుమ్మక్కయ్యారు అని అన్నారు. డబ్బులు పంచి ఎన్నికల్లో ఇతర పార్టీలు గెలవాలని చూస్తే తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు. తెలంగాణలో 14 సీట్లలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఐఏఎస్ మెదక్ పార్లమెంటు సభ్యులు వెంకట్రాం రెడ్డి ఎన్నికల ప్రచారంలో 100 కోట్ల తో విద్యార్థులకు చదువు చెప్పిస్తానని చెబుతున్నావు ఎక్కడి నుండి 100 కోట్లు తెచ్చావో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కవిత మధ్యంతర బెయిల్ పటిషన్ విచారణ నాలుగో తేదీకి వాయిదా



**న్యూఢిల్లీ,మనసాక్షి:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఏప్రిల్ 4కు వాయిదా పడింది. తన కుమారుడి పరీక్షల దృష్ట్యా ఈ నెల 16 వరకు బెయిల్ మంజూరు చేయాలని మార్చి 26న ఆమె రౌస్ అవెన్యూ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. కవిత పిటిషన్‌పై సమాధానం చెప్పాలని న్యాయస్థానం ఈడీకి నోటీసులు జారీ చేస్తూ.. విచారణను వాయిదా వేసింది. గత నెల 15న హైదరాబాద్‌లోని తన నివాసంలో కవితను ఈడీ అరెస్టు చేసి మరుసటి రోజు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచిన సంగతి తెలిసిందే. ముందుగా ఈడీ 10 రోజుల కస్టడీకి కోరగా.. న్యాయస్థానం ఏడు రోజులకు అనుమతి ఇచ్చింది. అనంతరం మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరగా.. మూడు రోజులకు అనుమతించింది. ఈడీ కస్టడీ మార్చి 26న ముగియడంతో.. అదే రోజు కోర్టులో దర్యాప్తు సంస్థ అధికారులు ఆమెను హాజరు పరిచారు. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో తిహాడ్ జైలుకు తరలించారు. కవిత తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తన కుమారుడికి పరీక్షలు ఉండటంతో బెయిల్ ఇవ్వాలంటూ కోర్టుకెళ్లారు కవిత. ఏప్రిల్ 16వ తేదీ వరకు బెయిల్ కావాలంటూ పిటిషన్ వేశారు. తీహార్ జైలులో ఉన్న కవితకు 14రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ మార్చి 26 న కోర్టు ఆదేశాలిచ్చింది. లిక్కర్ కేసులో కవిత పేరు లేకున్నా అరెస్ట్ చేశారన్నారు ఆమె తరపు లాయర్.

## దంచికొడుతున్న ఎండలు 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు




**నల్లగొండ,మనసాక్షి:** రాబోయే 5 రోజులపాటు ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా ఉంటాయని హైదరాబాద్ వాతారణ కేంద్రం తెలిపింది. 15 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వడగాడ్పుల ముప్పు అధికంగా ఉంటుందని పేర్కొంది. నల్లగొండ జిల్లాలోని శివన్నగూడెంలో అత్యధికంగా 43.1 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది. మరో రెండు రోజుల్లో ఉష్ణో గ్రతలు 44 డిగ్రీలకు చేరే అవకాశం ఉన్నట్టు అధికారులు తెలిపారు. కాగా, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేశారు.

# రూ.71,300..

## రికార్డు స్థాయికి 10 గ్రాముల బంగారం ధర

బంగారం ధర అనూహ్యంగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం సోమవారం రూ.71,300కు చేరింది.

**హైదరాబాద్,మనసాక్షి:** బంగారం ధర అనూహ్యంగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం సోమవారం రూ.71,300కు చేరింది. 22 క్యారెట్ల ఆర్నమెంట్ బంగారం ధర రూ.64 వేలకు పైగా ఉంది. శనివారం 24 క్యారెట్ల బంగారం ధర రూ.70,300 ఉండేది. పుత్తడి ధర ఇంకా ఎంతకు చేరుతుందో నిపుణులు సైతం అంచనా వేయలేకపోతున్నారు. ఈ ఏడాదిలో వడ్డీరేట్లు తగ్గిస్తామని అమెరికా ఫెడరల్ రిజర్వ్ ప్రకటించడం, రూపాయితో పోలిస్తే డాలర్ మారకపు విలువ బాగా పెరగడంతో, ఇటీవల కాలంలో బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి.

## జ్ఞానవాపీ ప్రాంగణంలో పూజలు చేసుకోవచ్చు హిందూ పూజల కొనసాగింపునకు సుప్రీం అనుమతి

**న్యూఢిల్లీ:,మనసాక్షి:** వారణాసిలోని జ్ఞానవాపి మసీదు సముదాయంలోని దక్షిణ సెల్లార్‌లో హిందువులు నిర్వహిస్తున్న పూజలను నిలిపివేయడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. జ్ఞానవాపి ప్రాంగణంలో హిందువులు, ముస్లింలు చేసే పూజలపై స్టేటస్ కో ఉంచాలని కోర్టు ఆదేశించింది. జ్ఞానవాపి మసీదు కమిటీ పిటిషన్‌పై ఏప్రిల్ 30లోగా కాశీ విశ్వనాథ ఆలయ ధర్మకర్తలు సమాధానం ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం కోరింది. జ్ఞానవాపి ప్రాంగణంలోని దక్షిణ సెల్లార్‌లో పూజకు అనుమతిని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ చేసిన అభ్యర్థనపై జూలైలో తుది తీర్పు ఇస్తామని స్పష్టం చేసింది. జనవరి 31న వారణాసి కోర్టు జ్ఞానవాపి దక్షిణ సెల్లార్ అయిన 'వ్యాస్ జీ కా తెహ?నా'లో హిందూ పక్షం ప్రార్థనలు చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. జనవరి 31 నాటి ఉత్తర్వులను ముస్లిం పక్షం సవాలు చేయడంతో ఫిబ్రవరిలో అలహాబాద్ హైకోర్టు వారణాసి కోర్టు తీర్పును సమర్థించింది. జ్ఞానవాపి మసీదు దక్షిణ సెల్లార్‌లో హిందువులు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించిన వారణాసి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ముస్లింలు దాఖలు చేసిన ఈ అప్పీల్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది.హిందువులు సెల్లార్‌లో ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతిస్తూ జనవరి 31న వారణాసి కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ మసీదు కమిటీ వేసిన పిటిషన్‌ను ఫిబ్రవరి 26న అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. మసీదు కమిటీ పిటిషన్‌ను కొట్టివేస్తూ, 'వ్యాస్ జీ కా తెహ?నా' లోపల ఆరాధన ఆచారాలను నిలిపివేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 1993లో తీసుకున్న నిర్ణయం "చట్టవిరుద్ధం" అని హైకోర్టు గమనించింది. అనేక మంది హిందూ కార్యకర్తలు వివాదాస్పద జ్ఞానవాపి మసీదు స్థలంలో గతంలో ఉన్న దేవాలయాన్ని 17వ శతాబ్దంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాల మేరకు కూల్చివేశారని సవాలు చేశారు. కాగా ఈ వాదనను ముస్లింలు తిరస్కరించారు.



## ముమ్మరంగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు

రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

**హైదరాబాద్,మనసాక్షి:** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ4 గా ఉన్న మాజీ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు ఆదేశాలతోనే భవ్య సిమెంట్ ఓనర్ ఆనంద్ ప్రసాద్ నుంచి రూ. 70 లక్షలు సీజ్ చేశామని రాధాకిషన్ రావు వెల్లడించారు. అటు దుబ్బాక ఎన్నికల సమయంలో రఘునందన్ రావు, ఆయన బంధువుల నుంచి రూ. కోటి సీజ్ చేశామని ఆయన తెలిపారు. ఇక మునుగోడు బై పోల్ సమయంలో కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి అనుచరుల వద్ద రూ. 3.50 కోట్లు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు స్టేట్మెంట్ ఇచ్చారు. ప్రణీత్‌రావు సమాచారం ఇవ్వడంతోనే నగదు సీజ్ చేసినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీపై ఈసీకి బీజేపీ ఫిర్యాదు




**న్యూఢిల్లీ:,మనసాక్షి:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కేంద్ర ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది.ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ సహా బీజేపీ నేతలు తాము సార్వత్రిక ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు సాధిస్తామని పదేపదే చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కాషాయ నేతలపై రాహుల్ గాంధీ సంచలన విమర్శలు చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్ జరగకుండా బీజేపీ 400 ఎంపీ స్థానాలు గెలవడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీని ఫిర్యాదులతో ఇబ్బంది పెట్టాలని చూసే బీజేపీకి తాజా వ్యాఖ్యలు సాకుగా దొరికాయి. రాహుల్ కామెంట్స్ కు కాషాయ నేతలు కొత్త అర్థాలు వెతికారు. కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురి నేతృత్వంలోని బీజేపీ బృందం ఈసీకి ఫిర్యాదు చేసింది. ఎన్నికల సంఘంలో కేంద్రం తన వాళ్లను పెట్టిందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారని హర్దీప్ సింగ్ పురి అన్నారు. ఈవీఎంల పనితీరుపై సందేహాలు లేవనెత్తారని.. సార్వత్రిక ఎన్నికల తర్వాత రాజ్యాంగాన్ని మార్చేస్తామని ఆరోపించారని తెలిపారు. ఈ వ్యాఖ్యలపైనే ఈసీకి ఫిర్యాదు చేశామన్నారు.ఢిల్లీ రామ్ లీలా మైదానంలో నిర్వహించిన ఇండియా బ్లాక్ లోక్ తంత్ర బచావో ర్యాలీలో రాహుల్ గాంధీ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఐపీఎల్ మ్యాచ్ లు జరుగుతున్న విషయాన్ని ప్రస్తావించారు. అంపైర్లపై ఒత్తిడి తెచ్చి.. ప్లేయర్లను కొనేసి, కెప్టెన్స్ ను బెదిరించి మ్యాచ్ ల్లో విజయం సాధించవచ్చు. ఇలా చేస్తే మ్యాచ్ ఫిక్సింగ్ అంటారు.త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు అంపైర్లను ప్రధాని మోదీ ఎంపిక చేశారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఎన్నికలకు ముందే ప్రతిపక్ష నేతలను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. మ్యాచ్ ఫిక్సింగ్, ఈవీఎంలు, సోషల్ మీడియా, మీడియాపై ఒత్తిడి లేకుండా బీజేపీ 180 కంటే ఎక్కువ స్థానాలు గెలవడం సాధ్యంకాదని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

# కెసిఆర్ దిగజారుడు రాజకీయాలు

**న్యూఢిల్లీ,మనసాక్షి:** పదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన కెసిఆర్ అర్థంపర్థం లేకుండా దిగజారి మాట్లాడుతున్నారని సూర్యాపేటలో భారాస అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు చేశారు. భారాస నేతలు భారీగా కాంగ్రెస్‌లో చేరుతుంటే ఆయన తట్టుకోలే పోతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన మాటల్లో కొంచెమైనా వాస్తవాలు లేవన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. పదేళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారుతారా?అని ప్రశ్నించారు. కట్టుకథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నించారని మండిపడ్డారు. మైక్ సమస్య వస్తే..కరెంట్ కోతలు అంటూ అబద్ధాలు మాట్లాడారని చెప్పారు. బొగ్గు లభించే ప్రాంతానికి 350 కి.మీ. దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని దుయ్యబట్టారు. దూరంగా ఉండటం వల్ల థర్మల్ ప్లాంటుకు బొగ్గు సరఫరా కోసం భారీగా ఖర్చువుతోంది. పర్యావరణ అనుమతులు పొందటంలో ఆలస్యం వల్ల నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. తెలంగాణకు 4 వేల మెగావాట్ల విద్యుత్ ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉంది. విభజన చట్టం ప్రకారమే రాష్ట్రానికి ఎన్టీపీసీ మంజూరయ్యింది. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి ఎ÷-లాంట్ నిర్మించాల్సి ఉంది. కానీ, కమిషన్ల కోసం సబ్ క్రిటికల్ టెక్నాలజీతో భద్రాద్రి పవన్ ప్లాంట్ చేపట్టారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం జరుగుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నమోదైంది. సరఫరా లేకుంటే ఇంత వినియోగం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఏప్రిల్, మే నెలలోనూ సరిపడా విద్యుత్ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించాం. దేశమంతా గ్రిడ్ అనుసంధానం 2013లోనే యూపీఏ ప్రభుత్వం చేసింది. పదేళ్లలో పాలనలో కేసీఆర్ ఎన్ని హామీలు నెరవేర్చారో చెప్పాలి. అందరికీ రెండు పడకగదుల ఇళ్లు నిర్మించి ఇచ్చారా?ప్రతి మండలంలో బాలబాలికలకు ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు, ప్రతి నియోజకవర్గంలో కేజీ టూ పీజీ విద్యాలయాలు నిర్మించారా? దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశారా? రైతులకు రుణమాఫీ ఐదేళ్లలో పూర్తి



చేశారా? వర్షాకాలంలో అధికారంలో ఉన్నది ఎవరు? వాననీటిని రిజర్వాయర్లలో నింపే పరిస్థితి లేకుండా చేసిందెవరు? ప్రపంచంలోనే అత్యద్భుతం అని చెప్పిన కాళేశ్వరం కుంగిపోయింది. అన్ని లెక్కలతో చర్చకు రావడానికి నేను సిద్ధం అని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. అంతేగాకుండా తెలంగాణ ప్రజలపై మాజీ సీఎం కేసీఆర్ మోయలేని భారం మోపారని భట్టివిక్రమార్క అన్నారు. కేసీఆర్ చెప్పేవన్నీ కట్టు కథలేనని అన్నారు. ఇంగిత జ్ఞానం లేకుండా ప్రజలను కేసీఆర్ పక్కదారి పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు వేల మెగావాట్ల పవర్ తెలంగాణకు ఇవ్వాలని విభజన చట్టంలోనే ఉందని చెప్పారు. 2400 మెగావాట్ల పీపీఏ అగ్రిమెంట్లు చేసుకోకుండా కేసీఆర్ కుట్ర చేశారని మండిపడ్డారు. ఆయన పాపం వల్లే ఎన్టీపీసీ రాష్ట్రానికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నేతలు లాభం కోసం కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశారన్నారు. ఎన్టీపీసీ వల్ల కరెంట్ యూనిట్‌కు 9 రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఆ సంస్థకు లక్ష పదివేల కోట్ల రూపాయలను గత కేసీఆర్ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ పర్యటనకు వస్తున్నామని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న అంశాలను పూర్తి చేశామని గుర్తుచేశారు. కేసీఆర్ లాగా ప్రధానమంత్రి కలవడానికి పది రోజులు ఇక్కడే ఉండి కుట్రలు చేయలేదన్నారు. తాము ఇతరులతో చర్చలు జరపలేదన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం కాల్వల్లోకి కేసీఆర్ నీరు వదిలారన్నారు. ఇప్పటికే తాము ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటిని, కరెంట్‌ను అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. 2019 లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కసారి మాత్రమే మొదటి నెల ఉద్యోగులకు జీతాలు ఇచ్చిందని... తాము వచ్చిన తర్వాత ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చామని చెప్పారు. రూ. 40 వేల కోట్ల పెండింగ్ బిల్లులను పెడితే అవి కూడా ఇచ్చుకుంటూ వచ్చామన్నారు. రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 ఉచిత విద్యుత్ ఇచ్చామన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలను ఇచ్చామని చెప్పారు. 5 ఏళ్లలో మహిళలకు వడ్డీలేని లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నామని తెలిపారు. పంట నష్టం జరిగిన వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ వచ్చాకే వర్షాలు రావడం లేదని కేసీఆర్ అంటున్నారని... జూన్‌లో ప్రభుత్వం బీఆర్ఎస్‌ది కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న దగ్గరి నుంచే వర్షాలు రావట్లేదన్నారు. రిజర్వాయర్‌లో ఎక్కడ నీళ్లు లేకున్నా అది కేసీఆర్ పుణ్యమేనని చెప్పారు. నీటిని సద్వినియోగం చేసుకోకపోవడం వల్లే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరంలో నీళ్లు లేకుండా కేసీఆర్ చేశారని భట్టివిక్రమార్క మండిపడ్డారు.

# నిరుద్యోగ,ఉద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ లాభం పొందింది

**చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం.**

**మళ్లీ మనమే అధికారంలోకి వస్తాం.**

**కృష్ణారెడ్డి ఎంపీగా గెలుస్తున్నాడు.**

**టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**నల్లగొండ. ఏప్రిల్ 1. మన సాక్షి.**

నల్గొండ జిల్లా పార్టీలో జోష్ నెలకొన్నదనీ ఓటమిపై బాధ పడొద్దుఅని రెట్టింపు ఉత్సాహం తో పోరాటం చేద్దామని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్లో జరిగిన నల్గొండ పార్లమెంట్ పార్టీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

మేము ఇచ్చిన ఉద్యోగాల కు సీఎం రేవంత్ ఆర్డర్ పత్రాలు ఇచ్చి గొప్పలకు పోతున్నాడు అని విమర్శించారు. ఉద్యోగాలు ఇచ్చి కూడా మనం ప్రచారం చేసుకోలేకపోయామని

నిరుద్యోగులను,ఉద్యోగులను రెచ్చగొట్టి కాంగ్రెస్ లాభం పొందిందనీ రియాబట్టారు. కేసీఆర్ ఉన్నన్నీన్నాళు ్ల అన్నదాతలకు స్వర్ణయుగం అయిందనీ. నల్గొండ లో చివరి బూములకు కూడా నీళ్లిచ్చిన ఘనత కేసీఆర్ దనీ. ఇకనైనా మనం చేసిన పనులను ప్రజలకు చెప్పుకుందాం అని పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్గొండ లో 3 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసినామని కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలకు ప్రజలు బోల్తా పడ్డారనీ,కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని మళ్ళీ ఉల్లల్లో బోర్లు బండ్ల మోతలు వినబడుతున్నాయిఅని రైతుల రుణమాఫీ చేస్తాం అని కాంగ్రెస్ మోసం చేసిందనీ ఇవ్వాళ బ్యాంక్ లు అన్నదాతలను పిడిస్తున్నాయ్ అని రైతుబంధు ఇవ్వకుండా మోసం చేశారన్నారు.. కోమటిరెడ్డి అన్నదాతలను చెప్పుతో కొడతాం అంటాడు ఇంకో మంత్రి ఉత్తమ్ రైతు బంధు దుబారా అంటున్నాడు ఇప్పుడు అన్నదాతలు కాంగ్రెస్ వాళ్ళను చెప్పుతో కొట్టాలి. ఎంపీ ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలి. నల్గొండ ఎంపీనిని గెలుస్తాం రేవంత్ రెడ్డి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతున్న అంటున్నాడు. నువ్వేమైన జేబు దొంగవా అని అడుగుతున్న. రేవంత్ కు నల్గొండ ఖమ్మం కాంగ్రెస్ నేతలతోనే డేంజర్ ఉన్నది. నాయనా అది ముందు చూసుకోని పార్టీలోనే ఎక్ నాథ్ షిండే లు వున్నారు రేవంత్ జాగ్రత్తగా ఉండుపొంకణాల రెడ్డి రేవంత్ రెడ్డి.

**420 హామీలు నెరవేర్చే దాకా నిన్ను వదలం పోరాటం చేస్తాం**

పార్లమెంటు ఎన్నికల తర్వాత బీజేపీ లోకి పోయే మొట్టమొదటి వ్యక్తి రేవంత్ రెడ్డికేస్ లు తప్పించుకునెందుకు బీజేపీ లో చేరుతాడు అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జగదేశ్రెడ్డ. ఎంపీ లింగయ్య యాదవ్. ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డి ఎమ్మెల్సీ కోటిరెడ్డి. మాజీ ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## పోస్టల్ బాధితుల ధర్నా



**నాగార్జున సాగర్, ఏప్రిల్,01, మన సాక్షి :**

నాగార్జున సాగర్ పైలాన్ కాలనీలోని పోస్ట్ ఆఫీస్ వద్ద ఖాతాదారులు తాము జమ చేసుకున్న డబ్బు తమకు ఇవ్వండి అంటూ పోస్ట్ ఆఫీస్ ని బంద్ చేసి నిరసన కార్యక్రమాన్ని సోమ వారం చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పైలాన్ పోస్ట్ ఆఫీస్ లో సబ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చేతివాటంని ప్రదర్శించి పోస్టల్ ఖాతాలలో ఖాతాదారులు జమ చేసుకున్న సుమారు రెండు కోట్ల నగదును స్వాహా చేశాడు దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా పోస్టర్ ఉన్నతాధికారులు సర్వే నిర్వహిస్తున్నామంటూ నాలుగు నెలల పైగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. తాము పోస్ట్ ఆఫీస్ లో జమ చేసుకున్న డబ్బులను తమకు త్వరగా ఇవ్వాలని పలుమార్లు పోస్టల్ ఉన్నతాధికారులకు విన్నవించుకున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఖాతాదారులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు . పోలీస్ అధికారులు కూడా పోస్టల్ ఖాతాలో నగదు మా యం చేసిన రామకృష్ణ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. దీనిపై దేవరకొండ పోస్టల్ ఇన్స్పెక్టర్ మదన్ మోహన్ ను వివరణ కోరగా ఖాతాదారుల నగదు పోవడంపై విచారణ కొనసాగుతుందని ఖాతాదారుల రికార్డుల నమోదు పూర్తి అయిందని దీనికి చేతివాటం ప్రదర్శించిన రామకృష్ణ స్టేట్మెంట్ రికార్డ్ చేసి ఉన్నతాధికారులకు పంపించి త్వరలో ఖాతాదారుల నగదు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**రామసముద్రం,ఏప్రిల్ 01,మనసాక్షి**

మండల కేంద్రంలో మంగళవారం లయన్స్ క్లబ్, లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ భాస్కర్ నాయుడు తెలిపారు, మంగళవారం ఉదయం 9-30నుండి మధ్యాహ్నం 12-30వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తామని వారు తెలిపారు, డాక్టర్ శివ ఆర్ ఎంపి సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు, రోగులకు కంటి పరీక్షలతో పాటు శస్త్ర చికిత్స లు ఉచితంగా నిర్వహిస్తామని అన్నారు, ఈ శిబిరానికి వచ్చేవారు ఆరోగ్యశ్రీ కార్డు, ఆధార్ కార్డు లు తీసుకురావాలని ఆయన కోరారు, ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించే స్థలం డాక్టర్ శివ కుమార్ రెడ్డి ఆర్ఎంపి వారి బిల్డింగ్ లో నిర్వహించబడును.

## ఆధ్యాత్మిక చింతన తో మానసిక ప్రశాంతత



**చింతపల్లి. ఏప్రిల్ 1,మన సాక్షి:**

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు భక్తి బావ నిండుకొని ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ గోడకొండ శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరక ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిత్య జీవితంలో మానవుడు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న అప్పటికి మానసిక ప్రశాంతత లేకపోవడంతో ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని, ఉదయం లేచినప్పటి నుండి రాత్రి నిద్రపోయే వరకు డబ్బు సంపాదనే ధ్యేయంగా మానసిక ఒత్తిడికి లోనవుతూ కొందరు వ్యవహరిస్తున్నారని ఆ ఒత్తిడిల నుండి మనసుకు ప్రశాంతత చేకూర్చేందుకు దైవ కార్యాలలో పాల్గొని మనసును శుద్ధి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు స్వామివారికి తులాభార కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని భక్తులు తరలివచ్చి స్వామివారికి నానపు చిక్కలను స్వామి వారి తులాభారం కోసం సమర్పించారు. అనంతరం 70 సంవత్సరాలు నిండిన వృద్ధ దంపతులకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం భక్తులకు గుట్టపై తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, శ్రీదేవి, ధర్మకర్తలు మద్దెల కృష్ణ గౌడ్, చేపూరి నారాయణ చారి, గడ్డం ఆంజనేయులు, కొడుదుటి లక్ష్మమ్మ జంగయ్య, శ్రీ పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు, వేణుగోపాల స్వామి గుడి చైర్మన్, అంగిరేకుల గోపాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మా సభాస్కర్,మొగిలి కిషన్, వర్తక సంఘం, కిరాణా సంఘం, సభ్యులు వేద పండితులు, పవన్ శర్మ, శ్రీనివాస శర్మ, భాస్కర్ శర్మ, సాయి శర్మ, పాండియన్ శర్మ, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి

### మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**సూర్యాపేట,ఏప్రిల్ 01,మనసాక్షి:**

కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డివిజన్ తాపీ పనివాళ్ల సంఘం కార్యాలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఇంజనీర్లు ప్లాన్ మాత్రమే ఇస్తారు, వాటిని ఆచరణలోకి తెచ్చి సుందరమైన భవనాలు నిర్మించేది కార్మికులు నిజమైన ఇంజనీర్లు అన్నారు. గృహ యజమానుల మన్ననలు పొందేల నాణ్యతతో కూడిన ప్రమాణాలు పాటిస్తూ, భవనాలు నిర్మించాలన్నారు. కష్టపడే ప్రతి కార్మికునికి ఎల్లవేళలా సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. సంఘాలకు అతీతంగా కార్మికులందరూ కలిసికట్టుగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. తన రాజకీయ జీవితంలో కార్మికులతో అత్యంత సన్నిహిత సంబంధం కలిగి ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక కుటుంబాలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. కార్మిక కుటుంబాల పిల్లలకు చదువు కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం డివిజన్ తాపీ పనివారల సంఘం నూతన అధ్యక్షులుగా వల్దాస్ శ్రీను తొ పాటు నూతన కార్యవర్గాని ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుత్తి నగేష్, ఉపాధ్యక్షులు ఇరువదిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి కోట శ్రవణ్, సహాయ కార్యదర్శి కుంచం రవి, కోశాధికారి పోలగానే భిక్షం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శిగా నియామకం

**కొండమల్లెపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శిగా కొండమల్లేపల్లి మండలానికి చెందిన భూతరాజు భరత్ కుమార్ సోమవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా భూతరాజు భరత్ కుమార్ మాట్లాడుతూ తన నియమానికి సహకరించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖీ, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు బొడిగె సాంబశివ గౌడ్ లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని రానున్న నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు తెలిపారు.

## వ్యాధి నివారణకు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి



**పెన్ పహాడ్,ఏప్రిల్ 01,మన సాక్షి:**

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పెద్ద సీతారాం తండ, నారాయణ గూడెం గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 153 పశువులకు ఉచితంగా టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి పశువైద్యాధికారి డా. యర్రంశెట్టి కిరణ్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు టీకాల పంపిణీ ఆవశ్యకతను గురించి రైతులకు వివరించారు. ప్రతీ పశువుకు చెవి పోగు వేసి, ఆ సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయడం వలన రైతులకు ముందు రోజుల్లో ఇంకాస్త ఎక్కువ సేవలందనున్నాయని, ప్రతీ రైతు తమ పశువులకు చెవి పోగులు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వీఎల్ఓ శ్రీనివాస్ రెడ్డి, జుబైర్ మరియు గోపాల మిత్రలు వెంకన్న, నగేష్, సైదులు, సైదయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పరచుకోవాలి: తాసిల్దార్ విజయకుమార్

**చింతపల్లి. ఏప్రిల్ 1 మన సాక్షి.**



రైతులు వేసవిలో తమ పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు ప్రభుత్వం ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగ పరచుకోవాలని చింతపల్లి మండల తహసిల్దార్ పి విజయకుమార్ పేర్కొన్నారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో పిఎసిఎస్ గడియ గౌరారం ఆధ్వర్యంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని బ్రోకర్లను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసే ఐకెపి కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకురావాలని రైతులకు సూచించారు. వరి ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోని రైతులకు దక్కుతుంది అన్నారు. మ్యాచర్ వచ్చే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. నిర్దిత తేమశాత0తో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని కాంటావేసి ఎప్పటికప్పుడు రైతు ఖాతాలో డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. ఐకెపి అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గోని సంచులు, పట్టాలు రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏవైనా సమస్యలుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి శ్రావణి కుమారి, ఆర్ ఐ యాదగిరి, వ్యవసాయ శాఖ అధికారులు ఏఈఓ లు ఏ నరసింహ, ఎం మౌనిక, గడియ గౌరారం పిఎసిఎస్ సంఘ కార్యదర్శి ఏం రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది రఘునాథ్ రెడ్డి రైతులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామమందిర నిర్మాణం శుభప్రదం

### భారతీయ సంస్కృతి గొప్పదనడానికి ఇదే నిదర్శనమన్న



**మేళ్లచెరువు,ఏప్రిల్01,మనసాక్షి:**

వేదాలు పుట్టిన భూమిలో మళ్లీ అయోధ్య రామునికి రామ మందిర పునఃనిర్మాణం జరగడం మన దేశ గొప్పతనమని చినజీయర్ స్వామి అన్నారు. మేళ్లచెరువు మైహోం పరిశ్రమలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని సోమవారం ఆయన నిర్వహించారు. కళ్యాణం అంటేనే శుభమని,సంసార ఈతిభాదల నుండి మానవాళిని రక్షించడానికే దేవుళ్ల కళ్యాణాలు జరుగుతుంటాయని అన్నారు. ఐదువందల ఏళ్ల తర్వాత అయోధ్య రాముడికి తిరిగి ఆలయం నిర్మాణం జరిగిందని అందుకే శుభకృత్ నామ సంవత్సరం అందరికీ శుభప్రదమని ప్రవచించారు. నిత్యభవగవత్ ఆరాధన ద్వారా దైవచింతన పెరిగి ప్రశాంత జీవనానికి మనిషి అలవాటు పడతాడని ఆయన భక్తులకు చెప్పారు. స్వామి వారి కళ్యాణం ఘనంగా శాస్త్రోకంగా నిర్వహించారు. అనంతరం క్రోధి నామ సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించి భక్తులకు అందజేశారు. కార్యక్రమం లో మైహోం గ్రూప్ చైర్మన్ జూపల్లి రామేశ్వర్ రావు శ్రీకుమారి,వినోద్ రావు భార్గవి,రంజిత్ రావు రజిత,శ్యామూరావు,మునగాల రామ్మోహన్ రావు అరుణ,యూనిట్ హెడ్ శ్రీనివాసరావు అనురాధ,హెచ్ ఆర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ,డైరక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాల్,నల్గొండ డిప్యుటీ చీఫ్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఇన్ స్పెక్టర్ శ్రీదేవి,ఇన్ స్పెక్టర్ ఆఫ్ బాయిలర్స్ హిమబిందు మరియు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పెన్ పహాడ్,ఏప్రిల్ 01,మన సాక్షి:**

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జన్ననాల వెంకటేశ్వరరావు కోరారు. మండల పరిధిలో మొహమ్మదాపురం, అనాజిపురం గ్రామాలలో సెర్ప్ – ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ధర పొందాలని సూచించారు . ఈ కార్యక్రమం లో ఏపీఎం అజయ్, ఏవో కృష్ణ సిందీప్, ఏ ఈ ఓ రేణుక,సీసీ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు జానీ, నాగేశ్వరావు, విఓ ఏ లు ధనలక్ష్మి, విజయ, కమిటీ మెంబెర్స్ లక్ష్మి, నీరజ, సుమతి, ఇందిరమ్మ, మమత, కలమ్మా,మరియు హమాలీ లు, రైతులు పాల్గొన్నారు.

## ఐ.ఎన్.టీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మనసాక్షి:**

కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం ఐ ఎన్ టీ యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా "కళ్లేపల్లి నరేష్ ని నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టీ యు సి అధ్యక్షులు మురారీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో భాగమైన ఈ ఎన్ టీ యు సి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారంలో ఇండియన్ నేషనల్ ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెస్ పని చేస్తుందని అతను తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన డా " కళ్లేపల్లి నరేష్ కు శుభాకాంక్షలు తెలిపి అతను సంఘం యొక్క నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టీ యు సి తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా "కళ్లేపల్లి నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని రంగాలలో పని చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యు సి మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సాయిబాబా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాజు, మీసాల ప్రసాద్,నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# గట్టుపత్తి లక్ష్మీ మైసమ్మ మాత జాతర ఉత్సవాలు

**చింతపల్లి,ఏప్రిల్ 1,మన సాక్షి:**



కోరిన కోరికలు తీర్చే దైవంగా కొంగు బంగారమై గత 30 సంవత్సరాల క్రితం చింతపల్లి మండల కేంద్రంలోని హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారి పక్కన నెలకొని ఉన్న శ్రీ గట్టు ప్రతి లక్ష్మి మైసమ్మ మాత జాతర ఉత్సవాలు ఈనెల 3 నుండి 5 తారీకు వరకు అమ్మవారి జాతర ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు సర్వం సన్నద్ధం చేస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఉత్సవ కార్యక్రమాలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా గోడపత్రికలు, అక్షయ బ్రదర్స్ క్లాత్ షోరూం ఎంపోరియం ప్రొపరేటర్ సముద్రాల జ్యోతి నాగేశ్ లు ప్రచురణ కరపత్రాలకు విరాళాలు అందజేశారని వివరించారు. ఈ జాతర మహోత్సవ సందర్భంగా అమ్మ వారి దేవాలయాన్ని రంగులు దిద్ది విద్యుత్ కాంతులను ఏర్పాటు చేస్తున్నామని, అదేవిధంగా భక్తుల సౌకర్యం కోసం ఆలయ సమీపంలో సకలం సమకూరుస్తున్నామన్నారు. హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారి పక్కన అమ్మవారి దేవాలయం నెలకొని ఉండడంతో శుక్ర శని ఆదివారాలలో ఎంతమంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కొత్త వాహనాలు కొనుగోలు చేసినట్లయితే అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు చేయించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అదేవిధంగా ఆలయ సమీపంలో నెలకొన్న నాగుల పుట్ట వద్ద మహిళలు నాగుల పంచమి నాగుల చవితి పర్వదినాలు మహిళలు అత్యధికంగా పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 3వ తేదీన ఉదయం ప్రభాత కాలవేల ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 4 వ తేదీన అమ్మవారికి బోనాలు ఫలహార పండ్లు, వనవాసం అన్నదాన కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. 5 తేదీన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొనున్నారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి మండలం నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి వేలమంది భక్తులు హాజరు కాలినట్లు వారి వివరించారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల ముఖ్య నాయకులు, అధికారులు భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయం చేయాలన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## డిప్యూటీ సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్



**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని డిప్యూటీ సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రైతులకు సూచించారు. సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల, చిన్నఅడిశర్లపల్లి గ్రామాలలో రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 మద్దతు ధర నిర్ణయించిందని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సిబ్బందికి సూచించారు. కేంద్రాల వద్ద సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రైతుల నుంచి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి, రైతు సేవ సహకార సంఘ కార్యదర్శి పల్లా తిరుపతి రెడ్డి, సంఘ సిబ్బంది, మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించాలి




**నడిగూడెం ఏప్రిల్ 01, మన సాక్షి :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంపై పైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించాలంటూ ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి లేఖ వ్రాశాను. ఈ సందర్భంగా వచ్చే వానాకాలం సీజన్ నుండి గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై ఇప్పటి నుండి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు, ఆసక్తి ఉన్న రైతులకు ఒక గ్రూప్ చేసి వారికి ఆవులు, పప్పుల పిండి, బెల్లం,పంపిణీ చేసి, ఈ ప్రాజెక్ట్ నిర్వహణ కోసం ( రైతులను చైతన్యవంతం చేసేందుకు ) ప్రత్యేకంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు సిబ్బంది ని నియమించాలి. , తొలి ఏడాది 100 కోట్ల రూపాయలతో రూపొందించిన బడ్జెట్ తయారు చేసి పోస్టల్ ద్వారా లేఖ పంపాను.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**శాలిగౌరారం,ఏప్రిల్ 01,మనసాక్షి:**



శాలిగౌరారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో రేఖల లక్ష్మయ్య, మార్కెట్ కార్యదర్శి చీనా నాయక్ లు కోరారు. సోమవారం శాలిగౌరారం వ్యవసాయం మార్కెట్ యార్డ్ తో పాటు తిరుమలరాయిని గూడెం, అడ్లూర్, మాధారం, ఊట్కూర్ లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడుతూ శుభ్ర పరచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్ బుక్, బ్యాంక్ అకౌంట్ జీరాక్స్ లు మొబైల్ నెంబర్ ను కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో నిమ్మల ఆంజనేయులు, ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్ రెడ్డి, తాల్లూరి మురళి, సిబ్బంది యారాల పద్మ, కేంద్రం ఇంచార్జ్ కర్నాటి శంకర్, చిలుకూరి సుమన్, హమాలీ సంఘం అధ్యక్షులు బట్ట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బండారు శేఖర్, కార్యదర్శి నిమ్మల యాదయ్య పాల్గొన్నారు. ఐకేపి ఆధ్వర్యంలో భైరవునిబండ, గురజాల, రామాంజపురం గ్రామాల్లో ఎపిఎం జానకి ప్రారంభించారు.

# బండ నరేందర్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్

**నల్గొండ,ఏప్రిల్ 01,మనసాక్షి:**



నల్గొండ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో పార్లమెంటరీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న అనంతరం జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ బండ నరేందర్ రెడ్డి కాలిగాయంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారని విషయం తెలుసుకొని చైర్మన్ నివాసానికి వచ్చి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న కేటీఆర్. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి మాజీ ఎమ్మెల్యే లు కంచర్ల భూపాల్ రెడ్డి గాదరి కిషోర్ భాస్కర్ రావు ,రవీంద్ర కుమార్ ,నోముల భగత్, పార్టీ సీనియర్ నాయకులు చకిలం అనిల్ కుమార్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి మరియు పల్లె రవి కుమార్ పల్లా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సైది రెడ్డి , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ వివిధ హొదాల్లో వున్న నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**మాడుగులపల్లిబీ ఏప్రిల్ 01 మన సాక్షి**

మండలంలోని ఆగమొత్కూర్, చిరుమర్తి , పాములపాడు, గారకుంటపాలెం, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ఏపిఎం అనుక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పి నాగలక్ష్మి,సిసి లు నాగయ్య స్వాగతరావు, నిర్వాహకులు రేణుక,పద్మ,సైదులు,ఎల్లమ్మ,రేణుక, ఉషారాణి ,యాదమ్మ, సోమయ్య, శివలీల,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వేములపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకుప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధర పొందవచ్చని డి ఆర్ డి ఏ పిడి టి.నాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తరలించే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాసుపుస్తకం జిరాక్సు కాపీలను తమ వెంట తీసుకు వచ్చి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సమర్పించాలన్నారు. నాణ్యమైన వరి ధాన్యానికి ఏ గ్రేడ్ కు 2,203 రూపాయలు, సాధారణ రకానికి2,183 పొందవచ్చు అన్నారు. కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం కాంటాలు వేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కె. నాగమణి, ఏపిఎం ఎండి నిజాముద్దీన్, సీసీ రమణయ్య, ఈజీఎస్ ఏపీవో మీ రాజుద్దీన్, కమిటీ సభ్యులు సైదమ్మ,లూర్థమ్మ, జానమ్మ, శ్రీలత, దివ్య, వివో ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి: డిసిసి ఉపాధ్యక్షులు సుధాకర్

**శాలిగౌరారం,ఏప్రిల్ 01,మనసాక్షి:**



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విశేషం గా కృషి చేయాలనీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ కోరారు. శాలిగౌరారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ కెటాయించిన సి డబ్ల్యూ సి ,ఏఐసిసి,టిపిసిసి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ మన్నారు. శాలిగౌరారం మండల నికి చెందిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి టికెట్ రావడంతోనీ ఆయన గెలుపు నల్లేరు మీద నడకే అని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతీ ఒక్క కార్యకర్త సైనికులా పని చేసి మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ కంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్యే మందుల సామేల్ నాయకత్వంలో ఎక్కువ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త మీద ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపీపి భూపతి అంజయ్య,యస్సీ సెల్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల నరేష్,మండల ప్రధాన కార్యదర్శి బోడ దానయ్య,కొండారం గ్రామ శాఖ అధ్యక్షులు పల్స సైదులు,ఉపాధ్యక్షులు టేకుల రమేష్,ప్రధాన కార్యదర్శి దేవరకొండ జయరాజ్,ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు మండల వేముల సైదులు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపర్తి వెంకటేష్,నాయకులు దాసరి విజయ్,యామగోని వెంకన్న,రెడ్డిమల్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాల ద్వారానే మద్దతు ధర లభిస్తుంది



**అర్వపల్లి ఏప్రిల్ 01, మన సాక్షి:**

సంఘ బంధాల ద్వారా ఏర్పాటుచేసిన కమిటీలు నిర్వహిస్తున్న ఐకెపి కేంద్రాల ద్వారానే రైతులు తమ ధాన్యాన్ని విక్రయించాలని మండల ఏపిఎం మల్లేశం అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే రెండు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు తెచ్చే ధాన్యంలో తాలు ,చెత్త, గడ్డి, లేకుండా ఉండాలని అన్నారు. ఆరబెట్టిన ధాన్యం కొనుగోలు చేస్తారని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2203 క్వింటాకు ధర వస్తుందని అదేవిధంగా బి గ్రేడ్ ధాన్యానికి 2180 ధర వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ వెంకట్ రెడ్డి, నగేష్, నిర్వాహకులు, పద్మ, కుంభం రమణ, నోముల స్వాతి నరేష్ ,దేవరకొండ సోమన ర్సమ్మ , పగిడి మర్రి ,లక్ష్మమ్మ పెంటగాని సూరంభ, రైతులు కాగితాల వీరయ్య నిమ్మల మహేష్, పాల్గొన్నారు

# విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

**చివ్వెంల, ఏప్రిల్ 1(మన సాక్షి ):**



ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చివ్వెంల మండలం గాయం వారి గూడెంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కుంచం వెంకట లక్ష్మయ్య రెండవ కుమారుడు కుంచం వంశీ(19) ఆదివారం సాయంత్రం టవల్ తో తూడుచుకొని టవల్ దండంపై వేయగా ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రచారం జరిగి విద్యుత్ షాక్ కు గురయ్యారు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు విద్యుత్ ప్రసారం బంద్ చేసే ప్రయత్నం చేసిన అధిక సమయం కావడంతో స్పృహ కోల్పోయి కిందపడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఆసుపత్రి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందారు. వంశీ సూర్యాపేటలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుండగా బిజెపి సూర్యాపేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గా కూడా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మృతుని పార్థివ దేహాన్ని సోమవారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంకినేని వెంకటేశ్వరరావు, నల్లగొండ బిజెపి ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికులకు తంబు విధానం రద్దు చేయాలి

**వేములపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



భవన నిర్మాణరంగంలో పనిచేసే కార్మికులకు వేలిముద్ర విధానం రద్దు చేయాలని భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వేములపల్లి మండలం తిమ్మారెడ్డి గూడెం లో జరిగిన భవనిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్లైన్ విధానంలో నిజమైన కార్మికుల చేతి గీతలు అరిగిపోయి వేలిముద్ర పడటం లేదని దాంతో సంక్షేమ బోర్డు ఫలాలు అందకుండా పోతున్నాయని అన్నారు. కనీసం ఐరిష్ ద్వారా ఆన్లైన్ చేసుకునే అవకాశన్నైన కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని . పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని భవనిర్మాణ కార్మికుల ఇచ్చే సంక్షేమ నిధి సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షలుగా పెంచాలని, పెళ్లి,కానుపులకు ఇచ్చే నిధిని లక్ష రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు జిల్లా యాదయ్య డివిజన్ నాయకులు వల్లపుదాసు వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కన్వీనర్ పుట్టల కృష్ణ,కత్తుల బిక్షం రామానుజ రెడ్డి, ఎల్ ప్రసాద్ రెడ్డి, ఎస్.కె అమీర్,బంటు నగేష్,రవి,సురేష్, శంఖర్,నాగరాజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు, బాధ్యతలు పారదర్శకంగా ఉండాలి

**జిల్లాలో మొదటి రోజు శిక్షణకు 1188 మంది హాజరు**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**



**సూర్యాపేట,ఏప్రిల్ 01,మనసాక్షి:**

జిల్లాలో ఎన్నికల విధులు, బాధ్యతలు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సూచించారు. సోమవారం సూర్యాపేట సెగ్మెంట్ సంబంధించిన పి.ఓ, ఏ.పి.ఓ లకు స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ లో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన శిక్షణా తరగతుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది విధులు, బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈవిఎం యంత్రాల పనితీరు పై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో పి.ఓ, ఏ.పి.ఓ లకు ఎన్నికల రోజున నిర్వహించే విదివిధానాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటలో పాల్గొన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పి.ఓ, ఏ.పి.ఓ లు పోలింగ్ కేంద్రాల్లో సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు.జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా పారదర్శకంగా జరిగేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసీడింగ్ అధికారులు, సహాయ ప్రిసీడింగ్ అధికారులు చేయవలసిన విధులపై దిశా నిర్దేశ్యం చేశారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు.

పి.ఓ, ఏ.పి.ఓ లు ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వి.వి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లో 1416 మంది పి.ఓ, ఏ.పి.ఓ లకు గాను మొదటి రోజు 1188 మంది హాజరు అయ్యారని మొదటి రోజు హాజరు కానీ 228 మంది సిబ్బంది రెండో రోజు శిక్షణా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని లేని యెడల చర్యలు తీసుకోబడునని సూచించారు. జిల్లాలో పోలింగ్ కు ముందస్తుగా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని, ఓటర్ సహాయ కేంద్రాల ద్వారా త్వరితగతిన ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉపయోగపడుతుందని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్.డి ఓ వేణు మాధవ్, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, డిఏఓ జి. శ్రీధర్ రేడ్డి ,ఎన్నిక సిబ్బంది మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## చక్రవాకం సీరియల్ నటుడు సెల్వరాజ్



**చింతపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఆధ్యాత్మిక కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలని చక్రవాకం సీరియల్ నటుడు సెల్వరాజ్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేష్ నగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి గుట్టపై గత వారం రోజులుగా నిర్వహిస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవ కార్యక్రమాల సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు వారిని సాదరంగా ఆహ్వానించి వేద పండితులచే ఆశీర్వచనాలు అందజేశా రు. అనంతరం వారు గుట్టపై భక్తుల ను ఉద్దేశించి మాట్లాడుతూ దైవ సంకల్పం లేనిది ఏ ఒక్కరం అడుగు ముందుకు వేయలేమని, సర్వాంతర్యామి ఆ భగవంతుడు నెలకొని ఉన్నాడన్నారు. హైదరాబాద్కు అతి సమీపంలో నెలకొని ఉన్న ఈ దేవాలయం మునుముందు మరింత ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పురాతన దేవాలయాల అన్నింటిని కీ ప్రభుత్వ నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచినట్లయితే పర్యాటక కేంద్రాలుగా భక్తులను ఇలాంటి దేవాలయాలు ఎంతగానో ఆకట్టుకొనున్నాయన్నారు. ఇంతటి సువిశాల ప్రదేశంలో నెలకొని ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. ఇలాంటి పురాతన దేవాలయాలు సందర్శించడం పట్ల ఎంతో మనశ్శాంతి కలుగుతుంది అన్నారు. ప్రతి ఏట వేలాదిమంది భక్తులతో స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుపుకోవడం ఎంతో అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, ధర్మకర్తలు మద్దెల కృష్ణ గౌడ్ నారాయణ చారి కోడి దుటి లక్ష్మమ్మ జంగయ్య గడ్డం ఆంజనేయులు , శ్రీ పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్ వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అంగిరేకుల గోపాల్, వేద పండితులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రల ద్వారానే మద్దతు ధర



**అర్వపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే రైతులకు మద్దతు ధర వస్తుందని రెవెన్యూ అధికారి వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంటను దళారులకు అమ్మకుండా మహిళా సంఘాలు ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రంలోని విక్రయిస్తే మద్ద తూ ధర వస్తుంది అని తెలిపారు. ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకొని 17 శాతం తే మ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు మల్లేశం, నగేష్, పుప్పాల కృష్ణకుమారి, నిర్వాహకులు, మేకల సునీత, వీరమ్మ, బైరు సంధ్య, బింగి స్వాతి, రైతు ప్రతినిధులు రాజేందర్ రెడ్డి, రాంబాబు, శ్రీకాంత్ ,సాయిని కృష్ణ, కట్టెల రాజు, జోర్క రాము, కనుకు మల్లయ్య, హమాలీలు పాల్గొన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి రాజకీయ నాయకులు పాల్గొనలేదు.

# భారీగా తరలి వెళ్లిన నాయకులు



**పెన్ పహాడ్,ఏప్రిల్ 01,మన సాక్షి:**

మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ముఖ్య కార్యకర్తలు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశానుసారం మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగే బి.ఆర్.ఎస్ పార్టీ సన్నాక సమావేశానికి తరలి వెళ్ళినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. రైతుల పంట పొలాలు ఎండిపోతున్న పట్టించుకునే నాధుడు లేక రైతులు బోరున వినిపిస్తున్నారని, ఇప్పటికైనా ఎండిపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన అన్నారు. బిఆర్ఎస్ సన్నాహక సమావేశానికి తరలి వెళ్లిన వారిలో సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస్ సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు, మండల ఉప అధ్యక్షులు కొండ జానకిరాములు, మామిడి పరందాములు,దాసరి శ్రీనివాస్, మురళి మనోహర్, రవీందర్ నాయక్, లచ్చయ్య, మేకల శ్రీను,లింగయ్య, దొంతగాని సైదులు, శ్రీను,బాలమల్లు సైదులు,ఓయూ సైదులు,జగన్, గోపి, నర్సయ్య,సతీష్,రవి యాదవ్ తదితరులు తరలి వెళ్ళినారు.

# నిరుద్యోగులను మోసం చేసిన మోడీ ప్రభుత్వం

**నడిగూడెం ఏప్రిల్ 01, మన సాక్షి :**



కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 2014లో ఇచ్చిన హామీని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మర్చిపోయి దేశంలో యువకులను మోసం చేశాడని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్ ఎద్దేవ చేశారు సోమవారం మండల కేంద్రంలోని నరేంద్ర మోడీ నిరుద్యోగులను మోసం చేసిన దానికి అంబేద్కర్ బాబు జగన్ జీవన్ రావ్ విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేశారు వేట రెండు కోట్ల ఉద్యోగాలు అంటే 10 కోట్ల ఉద్యోగాలు దేశంలో ఇవ్వాల్సిన మోడీ ప్రభుత్వం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించి దేశంలో నిరుద్యోగ రేటు పెరగడానికి కారణమయ్యారన్నారు ఇవే కాకుండా దేశంలో సంపదలకు కొమ్ముకాస్తూ పేద మధితరగతి వర్గాలపైన అధిక ధరలు మోపి సామాన్యుల నడ్డి విరిచిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వం దక్కిందని గడిచిన 10 సంవత్సరాలనుండి నరేంద్ర మోడీ దేశానికి ఏం చేశారు ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రచారాలకు ఆర్భాటాలకు లక్షల కోట్ల రూపాయలు వృధా చేసి ప్రజాధనాన్ని దుర్యోధన చేస్తున్నారని దేశంలో దళితుల మీద బీసీల మీద మైనార్టీల పైన మహిళలపై దాడులు జరుగుతున్న నరేంద్ర మోడీ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు దేశ రాష్ట్రపతి మహిళ అయిన రాష్ట్రపతిని అనేకసార్లు నరేంద్ర మోడీ అవమానించారని మహిళల పట్ల దళితుల పట్ల నరేంద్ర మోడీకి సిద్ధ శుద్ధి లేదన్నారు రాబోయే ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకురావాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని లేకుంటే కులాలు మతాలు మధ్య గొడవలు సృష్టించి ప్రజలు ప్రజలు కొట్టుకుని స్థితికి తీసుకువస్తాడని వారు వెల్లడించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ ఏలూరు నాగరాజు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జూలూరు వీరాచారి ఎన్ ఎస్ ఐ మండల అధ్యక్షుడు కాసాని గోపీనాథ్ గుంజ మురళి దాసరి రవి విజయ్ వంశీ శ్రీకాంత్ దినేష్ మహేష్ గోపి భాను తదితరులు ఉన్నారు

# ఎన్నికల నియమావళి పై అవగాహన కలిగి ఉండాలి: ఏఆర్ ఓ శ్రీనివాసరావు



**మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 01, మన సాక్షి:**

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పిఓ ఏపీఓలకు స్థానిక కేఎన్ఎం డిగ్రీ కాలేజీ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఆర్ ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ పిఓలు, ఏపీవోలు ఎన్నికల నియమాలి పై మరియు పోలింగ్ కేంద్రంలో నిర్వహించే విధులపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని, అలా అవగాహన కలిగి ఉన్నప్పుడే పారదర్శకంగా, ఎటువంటి సాధకబాదకాలు లేని ఎన్నికలు నిర్వహించడం సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ ఆఫీసర్ బాలాజీ నాయక్, జవహర్ లాల్ మాస్టర్ శిక్షకులు బాలు, గుడిపాటి కోటయ్య, అంబటి శీను, రామచంద్రు, జనార్ధన్, గోవర్ధన్, సైదులు, వెంకటరెడ్డి, సైదిరెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రుక్మిణి సత్యభామ, వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

**చింతపల్లిఏప్రిల్ 01,మన సాక్షి:**



సాక్షాత్ శ్రీకృష్ణ భగవానుడే గుట్టపై కొలువుదీరి శ్రీవారి సన్నిధిలో రుక్మిణి సత్యభామ శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణం వేదమంత్రోచ్ఛరణల నడుమ సోమవారం సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్టపై అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా వేలాది మంది భక్తులు పాల్గొని కళ్యాణ్ మహోత్సవ కార్యక్రమాన్ని కనులారా విందంగా తిలకించారు. ఈ సందర్భంగా ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అంగిరేకుల గోపాల్ దంపతులు, శ్రీ వెంకటేశ్వర గుడి చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి దంపతులు చేపూరి బ్రహ్మాచారి జగదాంబ దంపతులు, వాస శ్రీనివాస్ దంపతులు కళ్యాణోత్సవాన్ని జరిపించారు. ఈ సందర్భంగా స్వామివారికి నూతన వస్త్రాలను తలంబ్రాలను వేణుగోపాల స్వామి గుడి చైర్మన్ అంగరేకుల గోపాల్ అందజేశారు. కళ్యాణ మహోత్సవ సందర్భంగా తిలకించడానికి విచ్చేసిన భక్తులు స్వామి వారికి కట్న కానుకలు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ ధర్మకర్తలు, పవన్ శర్మ, ప్రవీణ్ శర్మ, శ్రీనివాస్ శర్మ, సాయి శర్మ, పాండియన్ శర్మ భజన భక్త బృందం గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైసీపీకి ఇవే చివరి ఎన్నికలు

## మాజీ సీఎం కిరణ్ ను కలిసిన టిడిపి నాయకులు



**మదనపల్లి, ఏప్రిల్ 1, మన సాక్షి :**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఢీకొట్టే మొనగాడు మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డేనని అన్నమయ్య జిల్లా టిడిపి నాయకుల పి సురేంద్ర యాదవ్, మండల టిడిపి నాయకులు జంగా రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసి కె నరసింహులు, ఓ రెడ్డి శేఖర్, కెసి రామచంద్ర, టెర్రకోట సురేంద్ర అన్నారు. సోమవారం వారు మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని కలిశారు. ఆయన సత్కరించారు. తంబళ్లపల్లి నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు. ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కువగా ఉందన్నారు. ఇది టీడీపీకి కలసి వస్తుందన్నారు. కొంత కష్ట పడితే గెలుపు తధ్యమన్నారు. అనంతరం మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా వస్తాయన్నారు. కేంద్రంలో తిరిగి మోడీ ప్రధానమంత్రి అవుతారన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి ఓడిపోనున్నారన్నారు. జగన్ రెడ్డి పార్టీ కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించారన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. మద్యం, మైన్స్,భూకబ్జాలు, ఇసుక దందాతో సంపాదించిన డబ్బుతో ఓట్లు కొనుగోలు చేయాలనే ప్రయత్నంలో ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి నుంచి ఎంపీలు గెలిస్తే ఏమి ఉద్ధరిస్తారో సీఎం జగన్ రాష్ట్ర ప్రజలకు చెప్పాలన్నారు. గతంలో ఇదే విధంగా రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని ఐదేళ్లలో సాధించింది ఏమి లేదన్నారు. విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి జగన్ భజన చేయడానికి సరిపోయిందన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానన్నారు. ఇదిలా ఉండగా మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మళ్లీ క్రియాశీల రాజకీయాల్లోకి రావడంతో అంతటా హర్షం వ్యక్తం అవుతోంది. రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పెద్దదిక్కుగా కిరణ్ కుమార్ రెడ్డి మారడంతో ఎన్నికల రణరంగంలో ఉత్సాహాన్ని కలిగిస్తోంది.అంతకుమించి మనోధైర్యాన్ని ఇస్తోంది.

# ప్రతి పోలీస్ స్టేషన్ కు పోలీస్ సైబర్ వారియర్: ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్

**సూర్యాపేట,ఏప్రిల్ 01,మనసాక్షి:**



జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ నందు పోలీస్ సైబర్ వారియర్స్ పనిచేస్తున్నారు, వీరికి సోమవారం సైబర్ వారియర్ హెల్ప్ లైన్ నెంబర్లను, మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీతన కార్యాలయం నందు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతిక తో పాటుగా సైబర్ మోసాలు పెరుగుతున్నాయని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి సైబర్ నేరాలకు పాల్పడి ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నారని వీరి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు . సైబర్ మోసానికి గురైన వారు ఆన్లైన్ ద్వారా, 1930 జాతీయ టోల్ ఫ్రీ నంబర్ ద్వారా పిర్యాదు నమోదు చేసుకుంటామన్నారు.వాటి స్థితిగతులు తెలుసుకునేందుకు తిరిగి టోల్ ఫ్రీ 1930 కి ప్రయత్నం చేస్తున్నారు దీని వల్ల పిర్యాదులు చేసుకునే వాటికి ఆటంకం కలుగుతున్నదనీ తెలిపారు. పిర్యాదుదారులు వారియొక్క సైబర్ నేరాల పిర్యాదులు, కేసుల యొక్క స్థితిగతులు తెలుసుకోవడానికి వీలుగా అన్ని పోలీసు స్టేషన్లకు పోలీస్ సైబర్ వారియర్స్ కు నూతన హెల్ప్ లైన్ నంబర్స్, మొబైల్ ఫోన్స్ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ వారు అందించిన వీటిని సిబ్బందికి అందించారు. పిర్యాదు నమోదు చేసుకున్నాక పిర్యాదుదారుడు తన యొక్క కేసు వివరాలు తెలుసుకోవడానికి వెంటనే సంభందిత పోలీస్ సైబర్ వారియర్ సెల్ నంబర్ ను మెసేజ్ ద్వారా పిర్యాదుదారుని చరవానికి పంపడం జరుగుతుందనీ చెప్పారు., దీని ద్వారా సైబర్ పిర్యాదులు, కేసుల స్థితిగతులు పిర్యదుదారులు నేరుగా పోలీస్ స్టేషన్ సైబర్ సెక్యూరిటీ సిబ్బంది ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నందు పోలీస్ సైబర్ వారియర్ సిబ్బంది ఉన్నారని, సైబర్ ఫిర్యాదులు, కేసులు పై ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వడానికి ఈ సిబ్బంది కృషి చేస్తారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి రాజేష్ మీనా, సైబర్ సెక్యూరిటీ డి ఎస్పీ శ్రీనివాసరావు, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది ఉన్నారు.

# వైసీపీ కి ఓటు అడిగే హక్కు లేదు: మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**రామసముద్రం,ఏప్రిల్ 01,మనసాక్షి:**



వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పరిపాలనలో మదనపల్లె నియోజకవర్గంలో ఏవిధమైన అభివృద్ధి చేయలేదని అందుకే వైసీపీకి ఓటు అడిగే అర్హత లేదని, షాజహాన్ స్పష్టం చేశారు.మండలం లోని పెద్దకురపల్లె, మలేనతం, అరికెల పంచాయతీ లలో సోమవారం ఆయన విస్తృతంగా పర్యటించారు. అరికెల పంచాయతీ కేంద్రంలో వైసిపి కి చెందిన ఉప సర్పంచ్ రెడ్డెప్ప సారధ్యంలో ఇరవై ఏడు కుటుంబాలు షాజహాన్ ,మండలపార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు సమక్షంలో టిడిపిలో చేరారు.ఈసందర్భంగా షాజహాన్ మాట్లాడుతూ 2009లో తాను ఎమ్మెల్యే గా ఉన్నపుడు రామసముద్రం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. వైసిపి అధికారం చేపట్టడానికి ముందు రామసముద్రం మండలానికి హంద్రీనీవా జలాలు తెస్తామని,వాళీశ్వర స్వామి కొండకు రోడ్డు వేస్తామని,మదనపల్లె నుండి రామసముద్రం కు ఉన్న రోడ్డును విస్తరణ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఐదేళ్ల గడిచినా హామీలు నెరవేర్చలేదని ,అందుకే ఓటు అడిగే వైసిపి నాయకులను ఇచ్చిన హామీలగూర్చి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా వాలేంటరీల ముసుగులో వైసీపీ అధినేత జగన్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు వృద్ధాప్యం పెన్షన్ లు పంపిణీ ఆలస్యం కావడానికి టీడీపి నే కారణమని అసత్య ప్రచారాలు చేస్తోందనిషాజహాన్ విమర్శించారు.ఈకార్యక్రమంలో మాజీ మండలపార్టీ అధ్యక్షుడు కొండూరు నారాయణరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,శ్రీనాథ్,శ్రీనివాస్ గౌడు,రమేష్,కృష్ణప్ప,తరకారి రమణ,ఈశ్వర్ రెడ్డి,మహేష్, కృష్ణంరాజు, శివశంకర్, స్థానికం రాజేష్,బోయ రమనప్ప,సీనప్ప అధికసంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనాదరణ పొందుతున్న నందిని నాటకోత్సవాలు



**మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 01, మన సాక్షి:**



మిర్యాలగూడ మినీ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ మరియు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహించు నందిని నాటకోత్సవాల్లో భాగంగా మూడవరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస్ విచ్చేసి జ్యోతిని వెలిగించి నాటకోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ అంతరించిపోతున్న కలలకి జీవం పోస్తున్నట్లు ఈ నాటకోత్సవాలు ఉపయోగపడనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ పద్య మరియు సాంఘిక నాటకాలు యువతలో చైతన్యం నింపే విధంగా ఉండాలన్నారు. రాబోవు తరం వారికి ఈ నాటకాలపై చక్కటి ఆసక్తిని పెంపొందించేలాగా మంచి కథ కథనాలతో జనం మధ్యకు తీసుకురావాలని వాటి ద్వారా వారికి కలల పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నాటికల ప్రదర్శన అనంతరం కళాకారులకు కమిటీ వారిచే ప్రశంసా పత్రాలు పారితోసకం అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు ,ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, గ్యార సాయిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్ , దుర్గి శ్రీనివాస శర్మ, రామలింగాచారి, యడ్ల వెంకటేశ్వర్లు, రాఘవయ్య, శ్రీనివాసరావు,మిర్యాలగూడ సంస్కృత కళా కేంద్రం సభ్యులు పాల్గొన్నారు.

# భారీగా బంగారం ,వెండి పట్టివేత



**సూర్యాపేట రూరల్,01 ఏప్రిల్, మనసాక్షి:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట మండల పరిధిలోని సోమవారం టేకుమట్ల బస్ స్టాప్ వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద సూర్యాపేట రూరల్ సీఐ వై .సురేందర్ రెడ్డి ,రూరల్ ఎస్సై ఐ .బాలు నాయక్ ఎస్ ఎస్ టీం ఆధ్వర్యంలోపోలీస్ శాఖ సిబ్బందితో ఉమ్మడిగా వాహనాలు తనిఖీ చేయుచుండగా హైదరాబాద్ వైపు నుండి ఖమ్మం వైపు వెళ్ళుచున్న టియస్.09.యుయి.2479 నెంబర్ గల బొలెరో వాహనంలో ఒక 1, 135 గ్రాముల బంగారం దాని విలువ 76 లక్షల 75 వేల 39 రూపాయలు కలదు అలాగే వెండి 17 కిలోల 009 గ్రాముల 500 మిల్లి గ్రాముల వెండి దాని విలువ 13 లక్షల 55, 990 రూపాయల విలువ బంగారం ,వెండి మొత్తం విలువ 90,31,038.00 గల వాటిని ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకెళుతుండగా పట్టుబట్టి చేసి ఎలక్షన్ అధికారులకు అప్పగించినదని సీఐ. వై .సురేందర్ రెడ్డితెలిపారు.

# వైసీపీలోకి భారీగా చేరికలు

## నిసార్ అహ్మద్ సమక్షంలో

**రామసముద్ర,మార్చ్ 01,మన సాక్షి:**



రామసముద్రం మండలంలోని ఉలపాడు పంచాయతీ నరసాపురం గ్రామానికి చెందిన దాదాపు నూరు మంది పైగా నరసాపురం గ్రామం నుంచి మదనపల్లి వరకు భారీగా కానవాయి మాదిరి వెళ్లి మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ సమక్షంలో నరసాపురం వైఎస్ఆర్సిపి నాయకులు సిపి రమణ,తిమ్మయ్య,సుబ్బిరెడ్డి, నారాయణ,చెంగప్ప,మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి 100 మందికి పైగా వైఎస్ఆర్సిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి అహ్మద్ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అన్ని విధాల కార్యకర్తలకు అండగా ఉంటుందని పార్టీకి కష్టపడిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని తెలిపారు.మిమ్మల్ని పార్టీలోకి ఆహ్వానించటం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. రాబోయే రోజులలో ఎన్నికల సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ పార్టీకి కష్టపడి పని చేసి ప్రభుత్వాన్ని మరల అధికారంలోకి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నియోజకవర్గ స్థాయి నాయకులు మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు వడదెబ్బ కు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 01 మనసాక్షి :-**

ప్రజలు వడదెబ్బ నుండి రక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో వడదెబ్బ నుండి రక్షించుకునేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు వడదెబ్బ నుండి రక్షించుకోవాలని అన్నారు. నారాయణపేట జిల్లాను ఆరంజ్ అలెర్ట్ గా ప్రకటించిందని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎండాకాలం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు మధ్యాహ్నం 12 గుంటల నుండి మూడు గంటల వరకు ఎండలో తిరగరాదని ఉదయం 11 లోపు పనులు చేసుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే తలనొప్పి లూస్ మోషన్స్ వాంతులు శ్వాసకోశ ఇబ్బందులు కలుగుతాయని, వడదెబ్బ తగిలిన వ్యక్తి కోమాలోకి వెళ్ళిపోయే పరిస్థితి కూడా ఉంటుందని తెలిపారు. సరైన చికిత్స తీసుకోని పక్షంలో ప్రాణానికి హాని కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో మైకు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రచారం చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక శాఖలో ఈ మెసేజ్ ను అందరికీ అందించాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నారాయణపేట టౌన్ ఏప్రిల్ 01 మనసాక్షి :**

నారాయణపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పి. ఏ. సి.ఎస్) ఆధ్వర్యంలో జిల్లా కే%శీ%ద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా ( రెవెన్యూ) అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు చెందిన రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వ%శీ% కల్పించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. 2023-24 యాసంగి సీజన్ లో జిల్లాలో 1, 35,000 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసిందని అందుకు అనుగుణంగా వరి ధాన్యం కొనేందుకు జిల్లాలో మొత్తం 123 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సివిల్ సప్లై డీ.ఎస్.ఓ సుదర్శన్ తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం లోపు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అందులో భాగంగానే శనివారం పి ఏ సి ఎస్ అధ్వర్యంలో సింగారం క్రాస్ రోడ్ వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారని ఆయన చెప్పారు. జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు అయన తెలిపారు. కాగా ప్రస్తుతం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధరలు లభించే అవకాశం ఉందని డి ఎస్ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీ. ఎం. దేవదాస్, సివిల్ సప్లై శాఖ అధికారులు, పి ఏ సి.ఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ని బాదితునికి అప్పగించిన ఎస్ఐ

**కొండమల్లేపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**



పోగొట్టుకున్న సెల్ ఫోన్ ని బాధితురాలకి అప్పగించిన కొండ మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి. మద్దం యాదమ్మ మల్లేపల్లి లో షాపింగ్ చేస్తూ తన సెల్ ఫోన్ ను గత నెల తేదీ 19-03-2024 మంగళవారం నాడు పోగొట్టుకున్నది. ఆమె పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా తన సెల్ ఫోన్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొత్తగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే యాప్ లో నమోదు చేసి అట్టి సెల్ ఫోను దొరికిన వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితురాలికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోను ను పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన తదరు ఫోన్ వివరాలను సీఐఈఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్ అనుమానిత వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరమని వారు తెలిపారు.

# మెడికల్ కళాశాల సిబ్బంది నియామకం

**నారాయణపేట టౌన్ ఏప్రిల్ 01 మనసాక్షి :-**



సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ హాల్లో నారాయణపేట మెడికల్ కళాశాల కొరకు తాత్కాలిక ఉద్యోగుల నియామకం తదితర అంశాలపై సమీక్షించారు. మెడికల్ కళాశాలలోని పోస్టులకు నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలన్నారు. జిల్లా ఎంపిక కమిటీ ద్వారా ఉద్యోగులను ఎంపిక చేయాలన్నారు. ఎంతమంది అవసరం ఉంటుందో అడిగి తెలుసుకున్నారు. మెరిట్ ప్రకారం ఇవ్వాలని రోస్టర్ పద్ధతిన చూడాలన్నారు. జిల్లా ఎంపిక కమిటీలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డి ఎం హెచ్ ఓ, వెటర్నరీ,సోషల్ వెల్ఫేర్ అధికారి తదితరులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంకిషన్,డిఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, సూపరింటెండెంట్ రంజిత్, ఆర్ ఎం ఓ తదితరులు పాల్గొన్నారు.

# గొడకొండ్ల రిజర్వాయర్ సమీపంలో నగదు సీజ్



**చింతపల్లి,ఏప్రిల్ 01,మన సాక్షి:**

మండల పరిధిలోని( మాల్ ) గొడకొండ్ల రిజర్వాయర్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద స్టాటిస్టికల్ సర్వీస్ టీం పోలీస్ సిబ్బందితో కలిసి చింతపల్లి ఎస్ఐ బి యాదయ్య సోమవారం వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా లోక్ సభ ఎన్నికల దృశ్య ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఎన్నికల కొడుకు విరుద్ధంగా గుంటూరు జిల్లా రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామానికి చెందిన చేత్రియాల సైదారావు 1, 40,000వేల రూపాయలు తన వాహనంలో తీసుకెళు ండగా తనకి నిర్వహించి సీజ్ చేశా రు. అదేవిధంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఎల్ల బోయిన నాగరాజు వాహనంలో 99 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి డి టి ఓ నల్లగొండ సేఫ్ కస్టడీకి పంపినట్లు ఎస్ఐ బి యాదయ్య పేర్కొన్నారు.

# పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పార్లమెంట్ ఎన్నికలు విజయవంతం చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి / ఏప్రిల్ 01 / మనసాక్షి :**



సోమవారం నాడు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఉప ఎన్నికల అధికారి డేవిడ్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జరుగుతున్న ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పాల్గొని మాట్లాడారు.రానున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. పీఓలు, ఏపీఓలకు ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైనట్లు చెప్పారు. ఇందులో భాగంగా వారికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలకు సంబంధించి తగు సూచనలు చేశారు.ఈ రోజు ఉదయం (350) మంది, మధ్యాహ్నం (350) మంది పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీఓలు, ఏపీఓలకు అర్థమయ్యే విధంగా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ రాము, పిఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రం ప్రారంభం



**మంగపేట ఏప్రిల్ 1, మన సాక్షి ప్రతినిధి**

మంగపేట మండలంలో ని తెలంగాణ సెంటర్ లో ఈ రోజు పోలీస్ శాఖ మరియు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం చాలివేంద్రం నిర్వహిస్తున్నాము ఈ సారి పోలీస్ మాకు సపోర్ట్ చేస్తూ మాతో కలిసి ఈ కారిక్రమాన్ని విజయవంతం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏఎస్పి మహేష్ గీతే బాబాసాహెబ్ చలివేంద్రం ప్రారంభించారు ఏఎస్పి మాట్లాడుతూ జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్నటి సేవలను అభినందిస్తూ ప్రజలకు మంచిచేసే ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐ రాజు, మరియు మంగపేట ఎస్సై గోదారి రవికుమార్, జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ పోలీస్ శాఖ మంగపేట మండల ప్రజలు మరియు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మీడియా విలువలు కాపాడాలి: గాడిపెల్లి యాదగిరి

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: చెలమల్ల కిరణ్

**మహబూబాబాద్ జిల్లా (మరిపెడ) ఎప్రిల్ 01 / మనసాక్షి :**



మీడియా జర్నలిస్టులు జర్నలిజం లో వస్తున్న మార్పులకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ, మీడియా విలువలను కాపాడడానికి కృషి చేయాలని డోర్నకల్ నియోజకవర్గస్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం గౌరవ అధ్యక్షులు గాడిపెల్లి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో శ్రీ కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ స్థాయి ఎలక్ట్రానిక్ మీడియా విభాగం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి యాదగిరి, చిమ్ముల సాయిరెడ్డి వ్యవహరించారు. ఎన్నికల అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్నిక కాబడిన అధ్యక్షులు చెలమల్ల కిరణ్ మాట్లాడుతూ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన డోర్నకల్ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

కాగా ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా భయ్యా నాగరాజు, మంద ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గా గండి విష్ణు, సహాయ కార్యదర్శులుగా చిమ్ముల సాయిరెడ్డి, దొంతు సృజన్, కోశాధికారి గా సుధాకర్ మరియు ఈ.సీ మెంబర్లుగా వీరాంజీ , జె.వెంకటేశ్వర్లు, పత్తి ప్రభాకర్, వెంకటనారాయణ ,సంజీవ ,నవీన్, నగేష్, కోల యాకయ్య, అనీల్, మహేందర్, సర్వేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ ,సతీష్, సురేందర్, రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల్లో మసులుతున్న నిస్సార్

**రామసముద్రం,ఏప్రిల్ 01,మన సాక్షి:**



మండలంలో వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్ హవా కనపడుతోంది, ప్రచారంలో కూడ తనదైనశైలిని చాటు కొంటూ ముందుకు దూసుకుపోతున్నారు మండలంలో వైసీపీ పట్టుకొమ్మలా ఉండడం విశేషం నిసార్ తన ఉద్యోగబాధ్యతల్లో ఇక్కడ పనిచేయడం, బందు వర్గం అధికంగా ఉండటంతో పలువురు నిసార్ కె జయకొడుతున్నారు, వైసీపీ ప్రభుత్వం ముఖ్య మంత్రి అమలు చేస్తున్న పథకాలు, మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి, ఎంపి మిథున్ రెడ్డిల మండలనాయకులు బలంతో ముందు కు వెలుతూ విస్తృత ప్రచారాన్ని చేపడుతున్నారు, ముస్లిం, మైనార్టీ, బిసి, ఎస్సి, ఎస్టీ వర్గాలు వారు నిస్సార్ మాట కలిపి సంతోసి స్తున్నారు దీంతో మండలం లో నిస్సార్ హవా కనుపడుతోంది.

## జిల్లా ఎన్నికల అధికారులతో కన్వర్జేషన్ మీటింగ్ పై సమీక్ష

**నారాయణపేట టౌన్ ఏప్రిల్ 01 మనసాక్షి :-**

పార్లమెంట్ ఎన్నికలకు అవగాహన కలిగి ఎన్నికలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్ లో జిల్లా అధి కారులతో కన్వెర్జెన్స్ మీటింగ్ పై సమీక్షా చేస్తూ ట్రైనింగ్ టూ ఎలక్షన్ స్టాఫ్,పిఓ, ఏ పి ఓ లకు నేడు(మంగళవారం) యాదగిరి రోడ్డు లో గల టీఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ పాఠశాల ఎర్రగుట్ట నారాయణపేట లో నిర్వహించే శిక్షణకు అందరు హాజరు కావాలిఅని సూచించారు ఏపిక్ కార్డులు తీసుకోరావాలి అని ఆదేశించారు. హెల్ప్ డెస్క్ లో ఏపీవోలు లు ఎపిక్ కార్డులు రేపు ఇవ్వాలని అన్నారు. ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ కొరకు పూర్తిచేసి ఇవ్వాలని ఇతర ఎన్నికల సిబ్బంది ఉంటే వారు డ్యూటీలో ఉన్న వివరాలు అందజేయాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల నరేష్ రెడ్డి



**దంతాలపల్లి ,ఏప్రిల్ 1 ,మన సాక్షి**

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కొరకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి అన్నారు. సోమవారం దంతాలపల్లి మండలానికి చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నరేష్ రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులతో మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలతో పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సేను రాజేష్,మార్త శ్రీనివాస్, మదార్ సాబ్,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




**లక్షెట్టిపేట్ ఏప్రిల్ 01 (మన సాక్షి)**

లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని వినాయక ట్రాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున ఉత్కూర్ చౌరస్తాలో చలివేంద్రని ట్రాలీ అసోసియేషన్ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలం కాబట్టి ఎండలు ఎక్కువ అవుతున్న సందర్భంగా మావంతుగా ప్రజలకు ఎంతో కొంత దాహాన్ని తీర్చిన వారమవుతామని వారు పేర్కొన్నారు.

## ఓటు హక్కు ప్రతి ఒక్కరి భాధ్యత: మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

**శంకర్‌పల్లి: ఏప్రిల్ 01: (మన సాక్షి):**



ఓటు హక్కు ఆయుధమని, ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలందరూ ఓటు హక్కు పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కు వినియోగం పై మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజలలో స్వీప్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ కచ్చితంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఓటు యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని ఓటు వేయడం ద్వారా మంచి ప్రతినిధిని ఎన్నుకోవచ్చని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలని, ఎన్నికల్లో ఎలాంటి ధన, ప్రలోభాలకు లొంగకుండ స్వేచ్ఛా యుతంగా ఓటును వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, ఏపిఎం, టిఎంసి, మరియు మెప్మ ఆర్పిలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామికల్యాణ మహోత్సవం

**శేరిలింగంపల్లి (ఏప్రిల్ 1)మన సాక్షి**



హఫీజ్పేట్ డివిజన్ మదినగూడాలో శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ మల్లిఖార్జున స్వామి , శ్రీ భ్రమరాంబ దేవి, శ్రీ క్యాతమ్మ దేవతల కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాత్రి నాథ్ గౌడ్, రామకృష్ణ గౌడ్, మహేందర్ ముదిరాజు, సాయి గౌడ్, వెంకటేష్ గౌడ్, బాబు మోహన్ మల్లేష్, జనార్దన్, శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్, మధుకర్, మల్లేష్ యాదవ్, బాల్ రాజు యాదవ్, బీరప్ప యాదవ్,కిషోర్, వేణు గౌడ్ , భక్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో 30, 30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్ ఏప్రిల్ 01 మనసాక్షి :-**



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ఈ నెల రోజుల ( ఏప్రిల్ 01 నుండి ఏప్రిల్30 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్.పి. యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని ఎస్పీ తెలిపినారు. ఎలాంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## గుంతలను పూడ్చిన అధికారులు

### - అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన యువకులు

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 1, మనసాక్షి :**



రాజేంద్రనగర్ మండలం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ యువకులు గత 10 రోజుల క్రితం జిహెచ్ఎంసి డిప్యూటి కమిష్నర్ కు రోడ్డు ప్యాచ్ వర్క్ సమస్యపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పదించిన అదికారులు సోమవారం బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ టెంపుల్ నుండి హనుమాన్ చౌరస్తా వరకు ఉన్న గుంతలను పూడ్చి, ప్యాచ్ వర్క్ పనులు పూర్తీ చేశారు. త్వరగా సమస్యను పరిస్కారం చేసినందుకు స్థానికులు, యువకులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో శేఖర్, రాజేష్, శివ, మల్లేష్ రమేష్ రెడ్డి, ప్రవీణ్ సన్నీ కోలపల్లి శ్రీనువాస్ ఏర్వ కుమారస్వామి పాల్గొన్నారు.

## డ్రైనేజీ పూడికలను తీయ్యండి

### దురవాసనను దూరం చెయ్యండి.




**చర్ల, ఏప్రిల్ 01,మనసాక్షి:**

చర్ల మండల కేంద్రంలోని ఆయిల్ బంక్ ఏరియాలో టీవీఎస్ షోరూం ముందు ఉన్న డ్రైనేజీ పూర్తి స్థాయిలో చెత్తా చెదారంతో నిండిపోవడంతో మురికి నీరుకు డ్రైనేజీ గుండా ప్రవహించే పరిస్థితి లేక ఆ నీరు మొత్తం అక్కడే నిల్వ కావడంతో దారుణమైన దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని అక్కడి స్థానిక ప్రజలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అక్కడి స్థానికులు మాట్లాడుతూ డ్రైనేజీ పూడికలను సక్రమంగా శుభ్రం చేయకనే ఈ దురవాసన దుస్థితి మాకు ఏర్పడిందని ఈ మురికి నీరు మొత్తం ఒక్కే దెగ్గరకు చేరి నిల్వఉండంతో అందులోనే ప్రతిరోజూ పందులు విచ్చలవిడి స్వైర విహారం చేస్తున్నాయని పొద్దు పోతే చాలు దోమలు విపరీతంగా రోజు రోజుకూ పెరిగిపోతుంన్నాయని తద్వారా రోగాలు బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయని వారన్నారు. ఇప్పటికే మండల ప్రజలు సగానికి సగం ఇళ్లల్లో కంటే కూడా జ్వరాలపేరుతో హాస్పిటల్స్ లోనే మసులుతున్నారని అలాంటి రోగాల బారిన పడటానికి వందకి వంద శాతం ఇలాంటి మురికి గుంటలే కారణమని నొక్కి మరీ చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే అధికారులు స్పందించి మా ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు అధికారులను వేడుకుంటుంన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ

**దుబ్బాక, ఏప్రిల్ 1, మనసాక్షి :**




పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి అధికారి పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక ఎన్నికల రిటర్నింగ్ అధికారి గరీమ అగర్వాల్ అన్నారు. సోమవారం పోలింగ్ అధికారులకు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అధికారులు వచ్చే పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించేందుకు పనిచేయాలని తెలిపారు. ఎన్నికలకు 250 మంది పి వోలు, ఎపిఓలు 27 మంది సెక్టర్ అధికారులు పనిచేయడం జరుగుతుందన్నారు. ఎందుకల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు వెంకటరెడ్డి, గోవర్ధన్, జయంత్, కరీం తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సురమాంబ సాహిత కంఠమహేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు ప్రతినిధి,ఏప్రిల్ 01 మనసాక్షి:**

పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో సోమవారం శ్రీ సురమాంబ సాహిత కంఠమహేశ్వర స్వామి విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా అత్యంత భక్తి వేడుకలతో విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఆకుతోటపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో నవీన్ శర్మ అర్చక బృందంతో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిష్ట విగ్రహ ధ్వజ స్తంభ ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట పూర్ణాహుతి శాంతి కళ్యాణం. ఆకుతోటపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రముఖ సినీ నటుడు నరేష్ డీసీపీ వి శ్రీనివాస్ మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యం, టీపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, జెడ్పిటిసి లు ఉప్పల వెంకటేష్, దశరథ్ నాయక్ మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి కండే హరిప్రసాద్ గౌని లాలయ్య గౌడ్ జగన్ గౌడ్ శ్రీనివాస్ యాదవ్, నిట్ట నారాయణ యట నరసింహ నరేందర్ రెడ్డి విక్రం గోవింద్ కొండయ్య, పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వల్లబ్దాస్ వీరేష్ గౌడ్, బోందయ్య గౌడ్,రామ్ గౌడ్, కొప్పుల శేఖర్ గౌడ్ శ్రీను గౌడ్ రావి గౌడ్,తిరుపతి గౌడ్ బాలరాజు గౌడ్ కర్నాటి, బాల్ రాజు గౌడ్,కృష్ణ గౌడ్ వి నారాయణ శేఖర్ గౌడ్,చందు గౌడ్,జంగయ్య గౌడ్, మారుపాకుల నర్సింహ గౌడ్, కృష్ణ గౌడ్,బాలస్వామి గౌడ్, శ్రీను గౌడ్,మహేష్ గౌడ్, పాల్గొన్నారు.

## పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



**దుబ్బాక, ఏప్రిల్ 1, మనసాక్షి :**

రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే కొనుగోలు చేస్తామని దుబ్బాక ఎపిఎం దాకయ్య తెలిపారు .సోమవారం దుబ్బాక మండలం లో ఏర్పాటు చేసిన కొనుగోలు అప్పనపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యాన్ని దళారుల మాటలకు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని ఆయన తెలిపారు. ఏ గ్రేడ్ రకం ధర రూ. 2203 రూపాయలు రెండవ రకం రూ. 2183 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటను పొల్లు తాలు మట్టి లేకుండా 17 శాతం తేమ ఉండేటట్లు చేసి కొనుగోలు కేంద్రాలకు తేవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన మూడు నాలుగు రోజులలో రైతుల అకౌంట్లో డబ్బులు పడతాయని అన్నారు. ధాన్యాన్ని తెచ్చేటప్పుడు రైతు తప్పకుండా వచ్చి ఐరిస్ చేయించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య సభ్యులు, హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయాలి..!



### -రైతుల ధర్నాకు " వంగ " మద్దతూ

**దుబ్బాక, ఏప్రిల్ 1, మనసాక్షి :**

రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు కోటా విడుదల చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సమన్వయ సమితి సిద్దిపేట జిల్లా మాజీ అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనాలని డిమాండ్ చేస్తూ మార్కెట్ యార్డులో నిరసన తెలుపుతున్న రైతులకు బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో కలిసి వారు మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ఆరుతడి పంటలను, వాణిజ్య పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించిందని అందుకే ఎక్కువమంది రైతులు వాణిజ్య పంటలవైపు మల్లారని గుర్తు చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వ కోట ముగియడంతో సిద్దిపేట మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు కొనుగోలు నిలిచిపోయాయని అన్నారు. మార్కెట్ యార్డుకు తీసుకువచ్చిన పొద్దుతిరుగుడు కొనుగోలు చేయకపోవడంతో ఇక్కడే పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వ కోటా విడుదల చేసి పొద్దుతిరుగుడు కొనేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ధర్పల్లి శ్రీను, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్కడైనా సరే గద్దలా వచ్చి వాలుతుండే..

## స్మితా సబర్వాల్‌పై కేసీఆర్ ప్రశంసలు



**బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టుల్లోని నీటిని పంటలకు సద్వినియోగం చేసుకున్నామని, తాగు నీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ పథకాన్ని విజయవతంగా అమలు చేశామని చెప్పుకొచ్చిన కేసీఆర్.. ఈ క్రమంలో స్మితా సబర్వాల్ పని తీరు మీద ప్రశంసలు కురిపించారు.**



సీనియర్ ఐఏఎస్ అధికారి, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీ స్మితా సబర్వాల్ మీద.. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పనుల్లో ఆమె చూపించిన నిబద్ధతను మీడియా ముఖంగా గుర్తు చేసుకున్నారు. మిషన్ భగీరథ పనులపై నిత్యం మానిటరింగ్ చేస్తుండేవారని.. ఎక్కడ సమస్య వచ్చినా గద్దలా వచ్చి వాలిపోయి.. ఇంజనీర్లతో కలిసి సమీక్ష చేస్తుండేవారంటూ కేసీఆర్ వివరించారు. తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌పై ప్రశంసలు కురిపించారు. రాష్ట్రంలో ఎండిపోయిన పంటల పరిశీలనల్లో భాగంగా.. నల్గొండ, సూర్యాపేట, జనగామ జిల్లాల్లో పర్యటించిన కేసీఆర్.. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో సాగు, తాగు నీటి కొరత, కరెంట్ సమస్యలు, రైతుల ఆత్మహత్యలపై సుదీర్ఘంగా మాట్లాడిన కేసీఆర్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టుల్లోని నీటిని పంటలకు సద్వినియోగం చేసుకున్నామని, తాగు నీటి సమస్య రాకుండా మిషన్ భగీరథ పథకాన్ని విజయవతంగా అమలు చేశామని చెప్పుకొచ్చిన కేసీఆర్.. ఈ క్రమంలో స్మితా సబర్వాల్ పని తీరు మీద ప్రశంసలు కురిపించారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న రోజుల్లో బోరుబండ్లు కనమరుగయ్యాయని.. ఇప్పుడు వాటి హోరు వినిపిస్తుందని కేసీఆర్ విమర్శించారు. కరెంట్ మోటర్ల వైడింగ్ వర్క్ జోరుగా నడుస్తోందన్నారు. ఇన్వర్టర్లు, కన్వర్టర్లు, స్టెబిలైజర్లు మళ్లీ వచ్చాయన్నారు. ఇక.. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథను పట్టించుకున్న నాథుడే లేడని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికి తాగునీరు అందించే క్రమంలో ఎందుకు సమస్య ఎదురవుతోంది.. నిర్మించింది మీరే నడిపింది మీరే కాదా ఏమైందని పలువురు ఇంజనీర్లను ప్రశ్నిస్తే.. ఇందులో అసలు కిటుకు వేరే ఉందని అసలు విషయం చెప్పారన్నారు. "ఈ పథకం గురించి అడిగేవాళ్లే లేరని.. అప్పుడంటే సపరేట్‌గా మిషన్ భగీరథ సెక్రటరీగా స్మితా సబర్వాల్ ఉండేవారు.. ప్రతి రోజూ దీని మీద మానిటరింగ్ ఉంటుండే.. ఎక్కడైనా కూడా ఆమె గద్దలా వచ్చి వాలి.. అందరు ఇంజనీర్లకు తీసుకొచ్చి కూర్చోబెట్టి.. టాప్ టూ బాటమ్ సమీక్ష చేస్తుండే.. బ్రహ్మాండంగా జరుగుతుండే.. చిన్న పైపు ముక్క పోయినా తెల్లారేలోపు వేసేవాళ్లు.. ఇయ్యాళ్ల 15 రోజులైనా పట్టించుకునేవాళ్లు లేరు.. అజమాయిషీ కొరవడింది.." అంటూ ఆ ఇంజనీర్లు చెప్పారంటూ గుర్తు చేశారు కేసీఆర్. కాగా.. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు స్మితా సబర్వాల్ సీఎంఓ ప్రత్యేక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించేవారు. అంతే కాకుండా.. మిషన్ భగీరథకు సెక్రటరీగా ఉంటూ ఆ విభాగానికి సంబంధించిన అన్ని వ్యవహారాలు చూసుకునేవారు. నిత్యం ఇంజనీర్లతో కలిసి క్షేత్రస్థాయిలోకి వెళ్లి పనులు పర్యవేక్షిస్తూ.. సమీక్షలు చేసే వారు స్మితా సబర్వాల్. అయితే.. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చిన తర్వాత ఆమెను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమెను ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా నియమించింది రేవంత్ సర్కార్.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి.....

**- ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి / ఏప్రిల్ 01 / మనసాక్షి :**



మహబూబాబాద్ జిల్లా గూడూరు పోలీస్ స్టేషన్ లో ఏ.ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న చోళ్ళేటి ఇంద్రాచారి కి పదవీ విరమణ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆయనను శాలువా తో సత్కరించి మెమెంటో ను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా జిల్లా పోలీస్ శాఖలో నిజాయితీగా భాధ్యతతో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ చోళ్ళేటి ఇంద్రాచారి కి అభినందనలు తెలియజేశారు. శేష జీవితాన్ని తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరంగా జీవించాలని సూచించారు. పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేయటం గొప్ప వరమని అన్నారు. నిబద్ధత, బాధ్యతతో విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఏఎస్ఐ ఇంద్రాచారి క్రమశిక్షణతో పోలీస్ శాఖకు అందించిన సేవలను ఆయన పనితీరును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. పదవీ విరమణ తర్వాత ఎలాంటి అవసరం ఉన్నా వెంటనే తమను సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, ఎస్.ఐ నగేష్, మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రముఖ చిత్రకారుడు నంది అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ మృతి

**నాగార్జునసాగర్, ఏప్రిల్ ,01, మన సాక్షి :**



దాసి సుదర్శన్ గా పిలువబడే సీనియర్ పాత్రికేయులు ప్రముఖ చిత్రకారుడు జాతీయ నంది అవార్డు గ్రహీత సుదర్శన్ (72) సోమవారం మధ్యాహ్నం గుండెపోటుతో మిర్యాలగూడలో పరమపదించారు .ప్రముఖ చిత్రకారుడు గా, సాహితీవేత్తగా సురపరిచితులైన సుదర్శన్ నాగార్జునసాగర్ జూనియర్ కాలేజ్ లో డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేస్తూ, ఎంతోమంది విద్యార్థులను కళల వైపు, సాహిత్యం వైపు మళ్లించి నుంచి నిష్ణాతులను చేశారు. ఆర్టిస్టుగా, సాహితీవేత్తగానే కాకుండానే కాకుండా ఆయన జర్నలిస్టుగా కూడా వివిధ పత్రిక ల్లో వ్యాసాలు, వార్తలు రాస్తూ ప్రజ్ఞ పాటవాలను నిరంతరం ప్రకటిస్తుండేవారు. ఆయన వివిధ ప్రజ్ఞ పాటవాలతో సినిమా రంగానికి కూడా ఆయన సులపరిచితులే. ప్రముఖ దర్శకులు కళాకారులు బి నర్సింగరావు తీసిన అనేక సినిమాలకు ఆయన కళాదర్శకుడిగా కాస్ట్యూమ్ డిజైనర్ గా పనిచేశారు . నర్సింగరావు తీసిన దాసి సినిమాకు అందుకున్న ఐదు జాతీయ అవార్డులలో సుదర్శన్ కాస్ట్యూమ్ డిజైనర్ గా జాతీయ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత జాతీయ అవార్డులు జ్యూరీ సభ్యులుగా నియమితులయ్యారు. ఇలా అనేక రంగాలలో ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన సుదర్శన్ తన 72 ఏటా తనువు చాలించారు ఆయన అభిమానులకు ,శిష్యులకి ,మిగతా సాహితి మిత్రులందరికీ తట్టుకోలేనితన బాధను మిగిల్చి వెళ్లిపోయారు. నాగార్జునసాగర్లో నివాసము ఉన్న గత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో హైదరాబాద్ ,మిర్యాలగూడలో ఉంటూ సోమవారం మిర్యాలగూడలో గుండెపోటుతో మృతి చెందడంతో సాగర్ లోని ఆయన అభిమానులు,, కళాకారులు, జర్నలిస్టులు ఘనంగా నివాళులర్పించారు.

## పెరిగిన బుద్ధవనం ఎంట్రీ టికెట్ ధరలు

**నాగార్జునసాగర్ ,ఏప్రిల్ ,01. మన సాక్షి :**



నాగార్జునసాగర్ లోని బౌద్ధ ఆధ్యాత్మిక కేంద్రం బుద్ధవనం ఎంట్రీ టికెట్లు ధరలను ఏప్రిల్ 1వ తేదీ నుండి పెంచారు. బుద్ధవనం ప్రాజెక్ట్ నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు బుద్ధ వనం నిర్వహణ నిమిత్తం తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, బుద్ధవనం ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి( అదనపు బాధ్యతలు) రమేష్ నాయుడు ఉత్తర్వుల మేరకు సోమవారం నుండి పెరిగిన టికెట్టు రేట్లను స్థానిక అధికారులు అమలు చేస్తున్నారు. గతంలో బుద్ధ వనం సందర్శనకు గాను పెద్దలకు 50 రూపాయలు, పిల్లలకు 30 రూపాయలు ఉండగా పెరిగిన టికెట్ ధరల ప్రకారం పెద్దలకు 100 రూపాయలు, పిల్లలకు 50 రూపాయలు, విదేశీయులకు 300 రూపాయలు, బుద్ధ వనములోని సమావేశ మందిరమునకు రోజుకు

10,000 రూపాయలు, వీడియో కెమెరాకు రోజుకు 10,000 రూపాయలు, స్టిల్ కెమెరాకు 25 రూపాయలు, వీటితోపాటు స్కూలు ,కాలేజీ ఉపాధ్యాయ అధ్యాపక బృందాలకు అధికారిక వినతి పత్రాలు ఉంటే 50 శాతం రాయితీ ఇవ్వనున్నారు. కాగా బౌద్ధ ఆధ్యాత్మిక నిర్మాణమైన బుద్ధవనాన్ని వ్యాపార అంశముగా వ్యవహరించడంపై, బుద్ధవనం ఎంట్రీ టికెట్ల రేట్లు ఒకేసారి రెట్టింపు చేయడంపై పలువురు విమర్శిస్తున్నారు.

# 'అసలీ దేశంలో ఎలక్షన్ కమిషన్ అనేది ఒకటుందా ?'





ఇటీవల బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఖైరతబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై బీఆర్ఎస్ ట్విట్టర్ వేదికగా ఫైర్ అయింది. ఒక పార్టీ టికెట్‌పై గెలిచిన ఎమ్మెల్యేలు ఎన్నికైన మూడు నెలల్లోనే మరో పార్టీలోకి జంప్ అవుతున్నప్పుడు ఎన్నికల సంఘం, అసెంబ్లీ స్పీకర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
తెలంగాణ రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పార్లమెంట్ ఎన్నికల వేళ చాలా మంది బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ గూటికి చేరుకుంటన్నారు. ఇప్పటికే పలువరు సిట్టింగ్ ఎంపీలు పార్టీ మారగా.. ఇటీవల బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలు కారు దిగి హస్తం పంచన చేరారు. ఓ పార్టీ గుర్తుపై గెలిచి.. రోజుల వ్యవధిలోనే పార్టీ కండువా మార్చేశారు. వీరి తీరుపై బీఆర్ఎస్ నేతలు భగ్గుమంటున్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పార్టీలు మారాంటూ మండిపడుతున్నారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే అసంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎలక్షన్ కమిషన్‌పై తీవ్ర స్థాయిలో ఫైరయింది. ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే ఎన్నికల సంఘం, స్పీకర్ చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసింది. 'అసలీ దేశంలో ఎలక్షన్ కమిషన్ అనేది ఒకటుందా ? ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే చోద్యం చూస్తున్న అసెంబ్లీ స్పీకర్, ఎన్నికల సంఘం. ఒక పార్టీ నుంచి ఎన్నికై 3 నెలల్లోనే ఇంకో పార్టీ కండువా కప్పుకొని జాయిన్ అవుతుంటే వారిపై అనర్హత వేటు వేసి చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న అసెంబ్లీ స్పీకర్, కేంద్ర ఎన్నికల సంఘం. అది కూడా ఒకవైపు పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే.. ఇంత జరుగుతుంటే నోరు మెదపని ఎలక్షన్ కమీషన్! పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరిపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద వెంటనే అనర్హత వేటు వేయాలని భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ స్పీకర్ మరియు కేంద్ర ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తోంది!' అని బీఆర్ఎస్ అధికారిక ట్విట్టర్ ఖాతా నుంచి పోస్టు చేశారు.

## కొడుకును హత్య చేయించిన తల్లి.. ఏడు పెళ్లిళ్లు చేసుకొని అందర్నీ..!

నిజామాబాద్ జిల్లా లింగంపేట మండలం పోల్కంపేటలో దారుణం చోటు చేసుకుంది. కన్నతల్లే కుమారుడిని హత్య చేయించింది. ఏడు పెళ్లిళ్లు చేసుకొని అందర్నీ వదిలేయటంతో పాటు.. డబ్బు కోసం ఇబ్బందులకు గురి చేయటంతో అడ్డు తొలగించుకుంది. ఏడు పెళ్లిళ్లు చేసుకొని అందర్నీ వదిలేశాడు. తాగుడు బానిసై.. ఆస్తిని అమ్మకానికి పెట్టాడు. తల్లిని నిత్యం వేధింపులకు గురిచేస్తూ ఇబ్బందులు పెట్టసాగాడు. భరించలేకపోయిన తల్లి తన కొడుకు అడ్డు తొలగించుకోవాలని భావించింది. బంధువుల సాయంతో గొంతు నులిమి హత్య చేయించింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా లింగంపేట మండలం పోల్కంపేటకు చెందిన కదాల సాయిలు ఈ నెల 25న సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులోని పెద్దచెరువు వద్ద హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసిన సదాశివనగర్ పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి తల్లి లచ్చువ్వపై అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటకొచ్చింది. రోడ్డు మీద మహిళ రీల్స్ గొలుసు లాక్కెళ్లిన దొంగ జల్సాలకు అలవాటు పడిన సాయిలు ఏడు పెళ్లిళ్లు చేసుకున్నాడు. అనంతరం అందరినీ వదిలేశాడు. ఈ క్రమంలో మద్యానికి బానిసయ్యాడు. తమకున్న భూమిని కొంచెం కొంచెంగా విక్రయిస్తూ వచ్చిన డబ్బులతో మద్యం తాగేవాడు. డబ్బుల కోసం తల్లిని హింసించేవాడు. దీంతో కొడుకు అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకుంది లచ్చవ్వ. నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం నాగేపూర్‌కు చెందిన తన మనవడు బసకొండ దేవ్‌కు విషయం చెప్పింది. దేవ్ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లింగాపూర్‌కు చెందిన స్నేహితుడు కోట మారుతి సాయం తీసుకున్నాడు. ముందస్తు పథకం ప్రకారం సాయిలును అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువు వద్దకు తీసుకొచ్చి మద్యం తాగించారు. పీలకదాకా తాగి సాయిలు స్పృహ తప్పడంతో ఇద్దరు కలిసి కర్చీఫ్ సాయంతో మెడకు గట్టిగా బిగించి చంపేసి అక్కడి నుంచి పరారయ్యారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. విచారణ చేపట్టి నిందితులను పట్టుకున్నారు. బసకొండ దేవ్, కోట మారుతి, కదాల లచ్చవ్వను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# అవకాశం ఇస్తే ఎంపీగా పోటీకి సిద్ధం..



లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో.. తెలంగాణలో రాజకీయ హడావుడి నెలకొంది. ఇప్పటికే పలు పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. అయితే.. అధికార పార్టీ మాత్రం ఇంకా కొన్ని సీట్లకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. మరోవైపు.. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నుంచి ప్రకటించిన అభ్యర్థులు కూడా ఝలక్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే.. తన మనసులో మాట బయటపెట్టారు పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య. తాను ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధమని కీలక ప్రకటన చేశారు. అవకాశం ఇస్తే వరంగల్ పార్లమెంటు స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పద్మశ్రీ అవార్డు గ్రహీత, చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య కీలక ప్రకటన చేశారు. ఏ పార్టీ అవకాశం కల్పించినా తాను సిద్ధమేనని రాజకీయ పార్టీలకు తెలిపారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గడ్డం సమ్మయ్య.. జనవరి 26 గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్రం ప్రకటించిన పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. దీంతో.. ఆయన జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా మొదటిసారి జనగామలో ప్రెస్మీట్ పెట్టిన గడ్డం సమయ్య.. రాజకీయ ప్రవేశంపై తన మనసులో మాటను బయట పెట్టారు.

చిందు యక్షగాన కళాకారుడిగా దేశవ్యాప్తంగా సుమారు 20 వేల ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై ఎన్నో ప్రదర్శనలు ఇచ్చానని, తాను ప్రజాప్రతినిధిగా మారితే ప్రత్యక్షంగా సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గానికి చెందిన తనను గుర్తించి ఏదైనా పార్టీ టికెట్ ఇస్తే పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఎస్సీ ఉప కులానికి చెందిన తమకు ఏ రాజకీయ పార్టీ ప్రాధాన్యం ఇచ్చినా గౌరవిస్తామన్నారు. అక్షరాస్యత, పరిసరాల పరిశుభ్రత, మద్యపాన నిషేధం, కుటుంబ నియంత్రణ కోసం తన కళ ద్వారా ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకువచ్చానని, ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వస్తే మరింత సేవ చేయగలనని గడ్డం సమ్మయ్య చెప్పుకొచ్చారు. తన లాంటి కళాకారులను చట్టసభల్లోకి పంపేందుకు రాజకీయ పార్టీలు చొరవ చూపాలని కోరారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నందున.. ఏదైనా నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి ఆలోచన చేస్తున్నట్లు గడ్డం సమ్మయ్య స్పష్టం చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపులు..




ఓ ప్రధాన పార్టీ తరఫున పోలీసు వాహనాల్లో పెద్దఎత్తున నిధులు తరలించినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యం లోనే త్వరలోనే కొందరు రాజకీయ ప్రముఖులకు పోలీసులు నోటీసులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. మొన్నటి వరకు ప్రతిపక్ష నేతలు, వారి బంధువులు, కొందరు వ్యాపారుల ఫోన్లు మాత్రమే ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు రాగా.. ఈ కేసులో నిందితులను విచారించగా మరికొన్ని విషయాలు బయటపడుతున్నాయి. టాస్క్‌ఫోర్స్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్నికల సమయం లో స్వయంగా పోలీసు వాహనాల్లోనే ఓ ప్రధాన పార్టీకి చెందిన డబ్బులు తరలించినట్లు తెలిసింది. టాస్క్‌ఫోర్స్ వాహనాలయితే తనిఖీలు చేపట్టరనే ఉద్దేశ్యంతో కొందరు కీలక నేతలకు చెందిన డబ్బును తరలించినట్లు సమాచారం. ఇందులో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ పడ్డ అభ్యర్థులతోపాటు గెలిచిన ఎమ్మెల్యేలు కూడా ఉండవచ్చునని తెలిసింది. త్వరలోనే కొందరు రాజకీయ ప్రముఖులకు పోలీసులు నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని.. ఇందులో మాజీ మంత్రులు కూడా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావుతో పాటు అనదపు ఎస్పీలు భుజంగ రావు, తిరుపతన్నలను తొలుత అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మాజీ డీసీపీ రాధా కిషన్ రావును కూడా అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. రాధా కిషన్ రావును విచారించేందుకు పోలీసులు నాంపల్లి న్యాయస్థానంలో కస్టడీ పిటిషన్ దాఖలు చేయగా.. నేడు మధ్యాహ్నం విచారణకు రానుంది. ఆయన్ను కస్టడీలోకి తీసుకుంటే మరిన్ని విషయాలు తెలిసే ఛాన్స్ ఉంది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. ఇవాళ ఆయన హైదరాబాద్ చేరుకుంటారనే ప్రచారం జరుగుతుంది. అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు తాను ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఇది వరకే ప్రభాకర్ రావు ఓ పోలీసు ఉన్నతాధికారితో చెప్పినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆయన్ను అదుపులోకి తీసుకుంటే ఈ కేసులో అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఈకేసులో తెరపైకి మరో కొత్త పేరు వచ్చింది. సుదీర్ఘ కాలం ఎస్ఐబీలో పని చేసి దయానంద్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. ప్రభాకర్ రావుతో ఆయనకు సన్నిహిత్యం ఉన్నట్లు తెలిసింది. ఈ కేసులో ఆయన పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు.

# పాఠశాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

## -ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు

**లక్షెట్టిపేట్ ఏప్రిల్ 01 (మన సాక్షి)**



లక్షెటిపేట మున్సిపాలిటీ పరిధిలోని 5.80 కోట్లతో నూతనంగా నిర్మించనున్న పాఠశాల, కాలేజీ పనులను పరిశీలించిన మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కేవలం వంద రోజుల్లోనే భారీగా నిధులు మంజూరు చేయించానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో మిగతా నిధులు నిలిచిపోయాయని అన్నారు. లక్షెట్టిపేట్ లో సాగునీరు, తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాటశాలలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశం సత్ఫలితాలు ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని చెప్పారు. పాఠశాలలో తాగునీరు, మరిగుదొడ్ల నిర్మాణం, ప్రహరిగొడ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నిధులు తీసుకవస్తాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ అరిఫ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం,కౌన్సిలర్ లు సురేష్ నాయక్, రాందేని వెంకటేష్, కో ఆప్షన్ మెంబెర్ సయ్యద్ షాహిద్ ఆలీ,గడికొప్పుల కిరణ్, సుమన్ చక్రవర్తి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు, మండల యూత్ అధ్యక్షుడు అంకతి శ్రీనివాస్,ఎండి అమీర్, రాజు,రాజేష్, శ్రీధర్, నవాబ్,చంద్రమౌళి, శ్రీకర్,పడల గౌతమ్, చిన్న రమేష్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక

**ఎల్లారెడ్డి, ఏప్రిల్ 01, మన సాక్షి:**



ఎల్లారెడ్డి పట్టణ బీఆర్ఎస్ నాయకులు ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ పప్రశాంత్ గౌడ్ తన అనుచరులతో కలిసి సోమవారం హైదరాబాద్లోని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు నివాస గృహంలో కాంగ్రెస్ పార్టీలో
చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లో కి ఆహ్వానించారు. నియోజకవర్గ అభివృద్ధినీ చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ఈ పార్టీలో చేరిన వారిలో సాయిరాం గౌడ్, అనిల్ నాయక్ ,ఉన్నారు.

# టీజీపీఏ మండల అధ్యక్షుడు గా శ్రీనాధ్.

**నేలకొండపల్లి,ఏప్రిల్ 1 మన సాక్షి:**



తెలంగాణ గురుకుల పేరేంట్స్ అసోసియేషన్ (టీజీపీఏ) మండల కమిటి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఇంచార్జ్ లోకేష్ ఆధ్వర్యంలో మండల కమిటిని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు గా యాతాకుల శ్రీనాధ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె.వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి గా భూక్యా సుధాకర్, మండల ఉపాధ్యాక్షులు గా చిర్రా భాగ్యమ్మ, చేకూరి పుల్లయ్య, కోశాధికారి గా మల్లెల లాలు, జాయింట్ సెక్రటరీ గా చేకూరి జ్యోతి, చిలకల లింగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, కమిటి నాయకులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటించిన అంతరాష్ట్ర బండలాగు పోటీలు

**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు ప్రతినిధి, ఏప్రిల్ 01 మనసాక్షి:**



మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అట్టహాసంగా జోడెద్దుల బండలాగు పోటీలను నిర్వహించారు.ఈ బండలాగు పోటీలు 1999లో లట్టుపల్లి వెంకట్ రెడ్డి ప్రారంబించారనీ స్థానికులు తెలిపారు.దేవుని పడకల్ గ్రామంలో వెలిసిన శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన బండలాగుడు పోటీలను గ్రామ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలంతో కలసి స్థానిక ఎస్సై ఎ శ్రీకాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ బండలాగు పోటీలలో అంతరాష్ట్ర వివిధ ప్రదేశాల నుండి 4 జోడెద్దుల జంటలు పాల్గొని ఎంతో బ్రహ్మాండంగా బండలాగుతూ భక్తులను విశేషంగా గ్రామ ప్రజలకు ఆకట్టుకున్నాయి.మొదటి జోడి డాక్టర్ అఖిలేష్ రెడ్డి యాదిరెడ్డి పల్లి గ్రామం తాండూర్ మండలం నాగర్‌కర్నూల్ జిల్లా వారు రెండు మూడవ జోడిగా మడతల చంద్రహెూబుల్ రెడ్డి చౌటపల్లి గ్రామం పొద్దుటూరు మండలం వైఎస్ఆర్ జిల్లా వారు నాలుగవ జోడెద్దులు ఎమ్ గోపాల కృష్ణ పెద్దదగడ గ్రామం చెన్నంబాయి మండలం వనపర్తి జిల్లాల వారు జోడెద్దుల బండలాగు పోటీలలో పాల్గొన్నారు. ద్వితీయ బహుమతులు మడతల చంద్ర హెూబుల్ రెడ్డి వారు కైవసం చేసుకున్నారు. మొదటి బహుమతి 1,00,116 రెండవ బహుమతి 80,116 శతాబ్ది టౌన్‌షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి వారి అందించారు. మూడవ బహుమతి డాక్టర్ అఖిలేష్ రెడ్డి జోడెద్దుల కైవసం చేసుకున్నారు. నాలుగు బహుమతి ఎమ్ గోపాల కృష్ణ వారికి దక్కింది నాలుగోవ బహుమతిగా యస్ ఆర్ డెవలప్మెంట్ షాద్‌నగర్ వారు అందజేశారు.శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.బ్రహ్మోత్సవాలలో భాగంగా జోడెడ్ల బండ పోటీలు గ్రామస్థులు సురక్షితంగా నిర్వహించుకోవాలన్నారు.శ్రీ వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు గ్రామస్థులు సుఖ సంతోషాలతో జరుపుకుంటూ ఎలాంటి సంఘటనలు జరగకుండా గ్రామస్థులు ఆ వెంకటేశ్వర స్వామిని కోరుకున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలి.

**నేలకొండపల్లి, ఏప్రిల్ 1 మన సాక్షి:**



ధాన్యం కొనుగోలు కేంద్రం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో సత్యాల కోటయ్య సూచించారు. మండలం లోని నాచేపల్లి లో సోమవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రైతులకు మద్దతు ధర ను అందించేందుకు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం అందించే ధర ను పొందాలని కోరారు. ఏ గ్రేడ్ క్వింటా కు రూ.2203, కామన్ గ్రేడ్ రకం క్వింటాకు రూ.2183 ధర ను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దళారులను ఆశ్రయించకుండా...కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం ఇంచార్జ్ చప్పిడి వీరబాబు, -రైతులు బండి నాగలింగేశ్వరరావు, టి.దేవరాజ్, జీ.వెంకన్న, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు!

# పీఎం దామరగిద్ద లో మూడు ట్రాక్టర్లు దగ్ధం

**కంగ్టి, ఏప్రిల్ 01, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని పీఎం దామరగిద్ద గ్రామ శివారులో మున్నూరు సాయన్న, సొంత వ్యవసాయ భూమిలోనిలిపి ఉన్న టీఎస్15,ఎఫ్ జి,1493, హనుమంతరావు పోలీస్ పాటిల్,తండ్రి విట్టల్ రావు,ఏపీ 26,బిఆర్, 6962,ఇమిడిశెట్టి ఉమేష్ కుమార్,తండ్రి ఇమ్మిడిశెట్టి సాయిలు, టీఎస్ 17,టి,5937, మీసాలే నాందాస్,తండ్రి అర్జున్,నెంబర్లు గల యజమానుల ట్రాక్టర్లను, ఆదివారం రాత్రి సమయంలో గుర్తుతెలియని దుండగులు నిప్పంటించారు. సోమవారం ఉదయం లేవగానే నిలిపి ఉన్న ట్రాక్టర్ల వద్దకు ఇమిడిశెట్టి ఉమేష్ కుమార్,వెళ్లి చూడగా, ట్రాక్టర్లు కాలుతుండడం చూసి దుఃఖ సంద్రంలో మునిగిపోయారు.అనంతరం కంగ్టి పోలీస్ స్టేషన్ కు,సమాచారం అందించినట్లు తెలిపారు.

# లక్ష్యంతో చదివితే దేనినైనా సాధించవచ్చు.



**నారాయణపేట టౌన్ ఏప్రిల్ 01 మనసాక్షి :-**

కృషి పట్టుదల లక్ష్యంతో చదివితె ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు నని జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు, కొనంగేరి హన్మంతు అన్నారు, మండలం లోని శ్యాసన్ పల్లి గ్రామానికి చెందిన కోటజయశ్రీ కృష్ణయ్యల కుమార్తే రాజేశ్వరి తెలంగాణ గురుకుల ఉపాధ్యాయుల పరీక్ష లో టిజిటి ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రం రెండు పోస్టులకు ఎంపికై నందున సోమవారం రాజేశ్వరిని శ్యాసన్ పల్లి గ్రామం లో తననివాసంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువ జ్ఞాపిక తో ఘనంగా సత్కరించి మితాయి లను పంపిణి చేశారు ఈకార్యక్రమంలో గోవింద్ గేరి లక్ష్మి కాంత్, మోహన్, నారాయణ శ్రీనివాస్, నరేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పోరాడుదాం.



**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 01 మనసాక్షి :-**

మాదిగల ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు పోరాడుదాం అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కరెప్ప అన్నారు.సోమవారం నారాయణపేట లో జరిగిన పట్టణ మాదిగల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ దశాబ్దాల కల అని అన్నారు.అందుకోసం ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అలుపెరగని పోరాటం సాగిస్తున్నారని అన్నారు.అయినప్పటికీ రాజకీయ పార్టీలు మాదిగలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుని నిర్లక్ష్యం చేశాయని అన్నారు.కానీ ఇటీవల ప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణ కు మద్దతు ప్రకటించి కమిటీ వేశారని తప్పకుండా మాదిగల వర్గీకరణ జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.అయినప్పటికీ తమ డిమాండ్ నెరవేర్చే పార్టీకే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలు మద్దతు ఇస్తామని ప్రకటించారు.

**పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక:**

నారాయణపేట పట్టణ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షు నీగాఅరవింద్,ఉపాధ్యక్షుడు ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి భిమేష్,కార్యదర్శి ఎల్లప్ప,అధికార ప్రతినిధి వెంకటేష్,కోశాధికారి మహేష్,కార్యవర్గ సభ్యులు గా8మంది ఎన్నికయ్యారు.

# ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 01 మనసాక్షి :-**



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 09 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సీఐ, ఎస్సై లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

# నేతకాని కుల సంఘం సన్మానం



**మంగపేట ఏప్రిల్ 1, మన సాక్షి ప్రతినిధి**

ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన గోమాస్ శ్రీను పీహెచ్డీ పూర్తి చేసుకొని ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్తున్న గోమాస్ శ్రీను కి తిమ్మంపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్లో సన్మాన కార్యక్రమం నేతకాని కుల సంఘం మండల అధ్యక్షులు జాడి సాంబశివరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, తిమ్మంపేట స్పెషల్ ఆఫీసర్ రాంబాబు, మరియు ప్రగతి సేవా సంస్థ ఫౌండర్ జాన్, పాల్గొని గోమాస్ శ్రీను ని, అభినందిస్తూ మీ యొక్క సేవలు భవిష్యత్తులో పాఠశాలకు గ్రామానికి ఉండాలని అలాగే మీ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారు కాబట్టి వారిని ఎప్పటికీ మరువద్దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నేతకాని కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దీకొండ కాంతారావు, మానవహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారిగారు, నేతకాని కుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి దుర్గం నరసింహరావు, మాల మహానాడు మండల అధ్యక్షులు మైప లాలయ్య, అంబేద్కర్ సంఘం మండల నాయకులు బోడ రామచంద్రం, అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు లంజపెల్లి కిరణ్, నేతకాని కుల సంఘం నాయకులు సునారి నాగేంద్రబాబు, దుర్గం బిక్షపతి, కుమ్మరి చిన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం,అలాగే గోమాస్ శ్రీను కుటుంబ సభ్యులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పేదింటి వదువుకు పుస్తే మెట్టెలు పంపిణీ..!

**దుబ్బాక, ఏప్రిల్ 1, మనసాక్షి :**



ఇంటి పెద్దదిక్కులేని పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు అందజేసి పెళ్లికి తమ వంతు సహకరం అందించడం జరిగిందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. సోమవారం దొమ్మట గ్రామంలో నిరుపేద వధువు బైండ్ల అంజలి వివాహానికి పుస్తే మెట్టెలు, పెళ్లి చీర అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దౌల్తాబాద్ మండలం దొమ్మట గ్రామానికి చెందిన బైండ్ల కవిత-యాదగిరి దంపతుల కూతురు అంజలి వివాహానికి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందన్నారు. ఈ దంపతులకు కూతూరు, ఒక కుమారుడు ఉన్నారు. అంజలి తండ్రి యాదగిరి 10 సంత్సరాల క్రితమే అనారోగ్యంతో మరణించాడంతో కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయారు. అస్సలే నిరుపేద కుటుంబం ఆడబిడ్డ పెళ్ళి చేయాలంటే తలకు మించిన భారంగా ఉంటుంది. అంజలి వివాహానికి ఎస్ఆర్ ఫౌండేషన్ తరపున పుస్తె మెట్టేలు అందజేయడం జరిగింది.ఇంకా మానవతావాదులు ఎవరైనా ఉంటే నిరుపేద వివాహానికి సహాయం చేయగలరని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ కోశాధికారి మహమ్మద్ ఉమర్, అయేషా పర్వీన్, గ్రామస్తులు బైండ్ల నరేష్, సుధాకర్, బాబు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురికి కాలువ..!

**కంగ్టి, ఏప్రిల్ 01,మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల తడ్కల్ గ్రామంలో సాయిరాం కాలనీ మురికి కాలువ నీళ్లు, ఏకంగా తడ్కల్ నుంచి నల్లవాగు వెళ్లే ప్రధాన రహదారిపై మురికి నీరు ప్రవహించడంతో వివిధ గ్రామాల ప్రజలు, వాహనదారులు, వ్యవసాయ బాటసారులు, అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్పందించని ఎడల జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.